- వైసీపీ పాలనలో రియల్ టైమ్ గవర్నెన్స్ నిర్వీర్యం
- వకుళ మాత, శ్రీవారి కృప రాష్ట్రంపై ఉండాలని కోరుకున్నా
- ప్రణాళికబద్ధంగా రాష్ట్రాభివృద్ధి

- రెవెన్యూ మంత్రి అనగాని సత్య ప్రసాద్

విశాలాంధ్ర



తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

మంగళవారం 13 ఆగస్టు 2024 | 8 పేజీలు

రైతుల భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా

రెవెన్యూ సదస్సులు

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: రైతుల భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రెవెన్యూ సదస్సులు నిర్వహిం చనున్నట్లు రెవెన్యూ మంత్రి అనగాని సత్య ప్రసాద్ తెలిపారు. స్థానిక పేరూరులోని వకుళమాతను సోమవారం ఉదయం రెవెన్యూ శాఖామంత్రి అనగాని సత్య ప్రసాద్, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ దర్శించుకున్నారు. అనంతరం రెవెన్యూ శాఖ మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. వేంకటేశ్వర స్వామి, వకుళమాత అమ్మవారి కృప రాష్ట్రం పై ఎప్పుడు ఉండాలని కోరుకున్నానని అన్నారు. అన్ని రంగాలలో గత ప్రభుత్వంలో వెనుకబడిన రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు తీసుకు వెళ్లాలని రాష్ట్ర ప్రజలు నారా చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిగా గెలిపించారని తెలిపారు. ఒక ప్రణాళిక బద్ధంగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. చరిత్రలో ఎప్పుడు లేని విధంగా రైతుల భూ సమస్యల పరిష్కార దిశగా ప్రజల ముంగిటకు గ్రామాలకు రెవెన్యూ సంబంధిత అధికారులు వెళ్లి పరిష్కరించే విధంగా ఈ ఆగస్ట్ నెల 15న కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని మంత్రి అనగాని చెప్పారు. ఈ నెల 16 నుంచి సెప్టెంబర్ 30 వరకు కార్యాచరణ ప్రణాళికతో కార్యక్రమాలు రెవెన్యూ శాఖ నుంచి చేపడుతున్నామని తెలిపారు. గత ప్రభుత్వం రియల్ టైమ్ గవర్నెన్స్‌ను పూర్తిగా నిర్వీర్యం చేసిందని, మన ప్రభుత్వంలో రియల్ టైమ్ గవర్నెన్స్, కాల్ సెంటర్లు అందుబాటు లోకి తీసుకు వచ్చే విధంగా కొత్త కార్యాచరణ చేయనున్నామని తెలిపారు.

తిరుచానూరు పెద్ద చెరువుకు పూడ్చిన

తూములను తొలగించండి

8

శ్రీవారిని దర్శించుకున్న మంత్రులు

విద్య కాషాయకరణ, ప్రైవేటీకరణపై

అప్రమత్తం

- ఏఐఎస్ఎఫ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో డాక్టర్ ప్రసాద్

విశాలాంధ్ర - తిరుపతి : కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న నూతన విద్యా విధానంపై అప్రమత్తంగా ఉండాలని, విద్యా కాషాయకరణ, ప్రైవేటీకరణపై విద్యార్థులు ఉద్యమించాలని ఏఐఎస్ఎఫ్ మాజీ నాయకులు, ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యులు డాక్టర్ ప్రసాద్ పిలుపునిచ్చారు. తిరుపతి నగరంలో అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) 89వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జిల్లా అధ్యక్షులు నవీన్ కుమార్ అధ్యక్షతన శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ మరియు తిరుపతి నగరంలో ఏఐఎస్ఎఫ్ 89వ వ్యవస్థాపక దినోత్సవాన్ని ఘన ంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఏఐఎస్ఎఫ్ మాజీ నాయకులు, ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యులు డాక్టర్ ప్రసాద్ పాల్గొని జెండా ఆవిష్కరించడం జరిగింది.

2లో

అర్జీదారుల సమస్యలను

త్వరగా పరిష్కరించండి

- జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర -చిత్తూరు: పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టమ్(పిజిఆర్ ఎస్)లోవచ్చే సమస్యలనువెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ లోని నూతన భవనం పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టమ్(పి జి ఆర్ ఎస్) నందు నిర్వహించే కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్, జిల్లా జాయింట్ కలెక్టర్, వి. శ్రీనివాసులు, అసిస్టెంట్ కలెక్టర్ హిమ వంశీ, డిఆర్ఓ బి. పుల్లయ్య, డ్వామా పి.డి రాజశేఖర్ లతో జిల్లాలోని నలుమూలల నుండి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుండి అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అర్జీదారుల సమస్య గురించి క్షుణ్ణంగా తెలుసుకొని సమస్య పరిష్కారానికి సంబంధిత అధికారులతో స్వయంగా తానే ఫోన్‌లో మాట్లాడడంతో పాటు అర్జీదారుని ద్వారా మాట్లాడించి చర్యలు తీసుకొనేలా చేస్తూ జిల్లా యంత్రాంగంను పూర్తిగా ఈ పనిలో నిమగ్నం చూస్తూ అధికారులకు తగు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం నకు జిల్లాస్థాయిలోనే కాక , నియోజక వర్గ, మండల స్థాయిలో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో

2

మాదకద్రవ్యాలతో జీవితాలు నాశనం

- యువత అన్ని రంగాల్లో రాణించాలి : తిరుపతి జిల్లా ఎస్పీ
- సందడిగా 3కే రన్ పోటీలు

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: అంతర్జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా తిరుపతి సెట్విన్, యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో సోమవారం నగరంలో యువతీ యువకులకు 3కే రన్ పోటీలు నిర్వహించారు. సెట్విన్ ముఖ్య కార్యనిర్వహణాధికారి మురళీ కృష్ణ, తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు కార్యక్రమంలో పాల్గొని పోటీలను ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. యువత విద్య, క్రీడలు, సాంస్కృతిక, శాస్త్ర సాంకేతిక రంగాలతో పాటు ఇతర అన్ని రంగాల్లో ప్రావీణ్యత సంపాదించాలని ఆకాంక్షించారు.

2లో

బద్ధలైన భూ కుంభకోణం..

విశాలాంధ్ర ఎఫెక్ట్

- డివిసత్రం తహసీల్దారు కార్యాలయం ఎదుట నిరసన
- రెవెన్యూ రికార్డుల తారుమారుపై కమిటీ
- విచారించి న్యాయం చేస్తా: తహసీల్దారు శైలకుమారి

విశాలాంధ్ర - దొరవారిసత్రం: నిరక్షరాస్యులైన దళితుల భూములను లక్ష్యంగా చేసుకుని ఆపై ఆ రికార్డులను తారుమారు చేసి ఒకరి పొలాన్ని మరోకరి పేరుకు మార్చి దళితుల భూములను కాజేశారు. అక్షరం ముక్క రాని ఈ దళితుల భూములపై భూ కుంభకర్ణుడి కన్ను పడి వారి పొట్ట కూడును అట్టే మింగేశాడు. గ్రామాల్లో పేదల భూముల రెవెన్యూ రికార్డులు సక్రమంగా లేకపోవడంతో ఈ భూములనే ఆసరాగా తీసుకున్న ఈ భూ కుంభక ర్ణుడు కొంత మంది దళారుల సహాయంతో రెవె న్యూ అధికారుల అండదండలతో కోట్ల రూపా యల విలువ గల భూములను అమ్మేసిన ఘటన బూదూరులో చోటు చేసుకుంది.

2

అప్రమత్తం

(మొదటి పేజీ తరువాయి) ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యమాలలో ఉద్భవించిన సమరశీల ఉద్యమాల సారధి, సూర్యుడు అస్తమించని బ్రిటీషు పాలకుల నుండి మన దేశాన్ని విముక్తి చేయడా నికి బ్రిటీషు పాల కులను తరిమికొట్టి స్వాతంత్రోద్యమంలో దేశం కోసం ప్రాణాలు త్యాగం చేసి ఉద్యమాన్ని నిర్మించిన ఏకైక విద్యార్థి సంఘం అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ అని తెలిపారు. స్వాతంత్రం మా జన్మహక్కు అని భారతజాతి ఎలుగెత్తి నినదిస్తున్న తరుణంలో పొత్తిళ్లలోనే పిడికిలి బిగించి 1936 ఆగస్టు 12న ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నో నగరంలో బెనారస్ విశ్వవిద్యాలయంలో ఊరికొయ్యలను ముద్దాడి దేశం కోసం ప్రాణత్యాగం చేసిన భగత్ సింగ్ స్ఫూర్తిగా ఆవిర్భవించిందని నాటినుండి నేటి వరకు దేశాన్ని ప్రగతి పథం వైపు నడిపించడానికి, హాస్టల్స్ ,స్కూల్స్ , కళాశాలల్లో విద్యార్థులు పడుతున్న సమస్యల పరిష్కారం కోసం ,అమ్మాయిలపై జరుగుతున్న ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ ,అఘాయిత్యాలకు వ్యతిరేకంగా ఏఐఎస్ఎఫ్ పోరాటాలు సాగించిందని తెలిపారు. సమరశీల విద్యార్థి ఉద్యమాల నిర్మాణంలో నిమగ్నమైన అఖిలభారత విద్యార్థి ఫెడరేషన్ 88 సంవత్సరాలు పూర్తిచేసుకుని 89వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా విద్యార్థి మిత్రులకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఇదే స్ఫూర్తి తో విద్యను వ్యాపారంగా మారుస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం మోడీ ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానం తీసుకువచ్చి విద్యను ప్రైవేటీకరణ, కషాయీకరణ చేయడానికి కుట్ర చేస్తూ దేశానికి స్ఫూర్తిదాయకమైన పూలే,భగత్ సింగ్,అంబేద్కర్, పెరియార్, అల్లూరి సీతారామరాజు వంటి వారి జీవిత చరిత్రలను మరియు డార్విన్ సిద్ధాంతాలను పాఠ్యాంశాల నుండి తొలగించి బ్రిటిష్ వారికి తొత్తుగా వ్యవహరించిన సావర్కర్ జీవిత చరిత్రను చేర్చి దేశ చరిత్రను వక్రీకరిస్తూ బాల్యం నుంచే విద్యార్థుల మెదడులోకి మతతత్వ భావజాలాన్ని నింపుతున్నారని అటువంటి నూతన జాతీయ విద్యా విధానం పట్ల విద్యార్థులం దరూ ఏకతాటిపై కలసి పోరాటాలు చేయవలసిన అవసరం ఆవశ్యకత ఉందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాల వల్ల ప్రభుత్వ విద్య పూర్తిగా నిర్వీర్యం చేసే కుట్ర జరుగుతుందని ఈ విద్యా వ్యతిరేక విధానాలకు తిప్పి కొట్టే విధంగా పోరాటాలకు విద్యార్థులు సిద్ధం కావాలని తెలిపారు. అదేవిధంగా గతంలో విద్యార్థి సంఘాలకు ఎన్నికలు రద్దు చేసిన చంద్రబాబు నాయుడు తిరిగి అధికారంలోకి వచ్చారు కాబట్టి యూనివర్సిటీలలో విద్యార్థి సంఘాల ఎన్నికలు నిర్వహించాలని ఆయన కోరారు. విద్యార్థులకు శాపంగా మారిన జీవో నెంబర్ 77ను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కోశాధికారి సాయికుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉదయ్ కుమార్ , చిన్న ,జిల్లా అధ్యక్షులు నవీన్ కుమార్, నగర అధ్యక్షులు హరికృష్ణ ఆఫీస్ బేరర్స్ వినయ్ , సురేష్ యూనివర్సిటీ నాయకులుచంద్రనాయక్ ,మేఘన,నాయకులు భరత్ గణేష్ పవన్ సాయి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

జీవితాలు నాశనం

(మొదటి పేజీ తరువాయి) చాలా మంది యువత తెలిసో, తెలియకో పరిస్థితుల కారణంగా మాదకద్రవ్యాలకు అలవాటు పడుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. యువత మాద కద్రవ్యాలకు దూరంగా ఉండాలని, జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. తాము చదువుతున్న, తిరుగుతు న్న, ఉంటున్న ప్రాంతాల్లో ఏదైనా అనుమానాస్పద పదార్థాలు గుర్తిస్తే సంబంధిత పోలీసు శాఖాధికారులకు సమాచారం ఇవ్వాలని, వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని భరోసా ఇచ్చారు. సెట్విన్ ముఖ్య కార్యనిర్వహణాధికారి మురళీ కృష్ణ మాట్లా డు తూ.. అంతర్జాతీయ యువజన దినోత్స వం సందర్భంగా నేటి యువతకు శుభాకాంక్షలు తెలియజేశారు. నేటి ప్రపంచం సాంకేతిక రంగాలలో పోటీతత్వము ఎక్కువగా ఉందని, వాటిని అధికమించేలా యువత పోరాటం చేయాలని అన్నారు. జిల్లా విద్యాశాఖా ధికారి శేఖర్ మాట్లా డుతూ.. యువతీ యువకులు విలాసమంతమయిన పరిస్థితులకు దూరముగా ఉండాలని, క్రమ శిక్షణతో మంచి లక్ష్యాన్ని నిర్దేశించుకొని వాటిని సాధించడంలో విజయవంతం అవ్వాలని సూచించారు. అనంతరం విజేతలుగా నిలిచిన మోహన్, రఘు, కుమారి మయూరి, మౌని కలకు జ్ఞాపికలు అందజేశారు. ఏఎస్పీ కులశేఖర్, మేనేజర్ మోహన్ కుమార్, సెట్విన్ కార్యాలయపు సిబ్బంది పాల్గొన్నారు.

త్వరగా పరిష్కారం చేయండి

(మొదటి పేజీ తరువాయి) విధిగా నిర్వహించడం జరుగుతుందని, సంబంధిత అధికారులు హాజరు కావడం ద్వారా సమస్యల పరిష్కారం సులువు అవుతుందని తెలిపారు.అర్జీదారుడు సంతృప్తి చెందేలా సమస్య ను వేగంగా పరిష్కారం చేయాలని,ప్రభుత్వ అధికారులు జవాబు దారీగా వ్యవహరించాలని, ఈ కార్యక్రమంలో అందిన అర్జీలను అర్థవంతంగా సకాలంలో పరిష్కరించాలన్నారు. సోమవారం నిర్వహించిన పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సెల్ సిస్టం కు200 అర్జీలు అందాయి. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబం ధించిన జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బద్దలైన భూ కుంభకోణం..

(మొదటి పేజీ తరువాయి) గత కొద్ది రోజులుగా 'విశాలాంధ్ర' జాతీయ దినపత్రికలో వస్తున్న వరుస కథనాలతో రెవెన్యూ అధికారులు స్పందించారు. భూ కుంభకోణానికి గురైన భూముల వివరాలను సేకరించే పనిలో అధికారులు ఉన్నారు. తిరుపతి జిల్లా దొరవారిసత్రం మండలంలోని బూదూరు గ్రామంలో రెవెన్యూ రికార్డులు తారుమారు చేసి దళితులు తమ భూములను అమ్మకుండానే రిజిస్ట్రేషన్ చేసి కొంత మంది భూ దళారులు కోట్ల రూపాయలను పంచుకున్నారని బూదూరు గ్రామస్తులు వాపోతున్నారు. సోమవారం దొరవారిసత్రం మండల తహసీల్దారు కార్యాలయం ఎదుట అన్యాక్రాంతానికి గురైన తమ భూములను రక్షించి తమకు న్యాయం చేయాలని బాధితులు నిరసన వ్యక్తం చేశారు. మా పొలాలకు రికార్డులు సరిలేనందున కొంతమంది దళారులు రెవెన్యూ అధికారులతో కుమ్మక్కై వారికి అనుకూలమైన వారి పేర్లను రికార్డులలో నమోదు చేసి ఆపై రిజిస్ట్రేషన్లు చేసుకున్నారని సుమారు 30 మంది భూ బాధితులు ఆందోళన చేశారు. అనంతరం భూ బాధితులు తహసీల్దారు శైల కుమారికి వినతి పత్రం అందించారు. అనంతరం తహసీల్దారు శైలకుమారి భూ బాధితులతో మాట్లాడుతూ మీ సమస్యను అధికారులతో విచారించి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. అదే విధంగా రెవెన్యూ రికార్డులు తారుమారుపై కూడా కమిటీ వేసి ఉన్నతాధికారుల ఆదేశాలమేరకు చర్యలు తీసుకుంటామన్నారు. వీరితోపాటు డిప్యూటీ తహసీల్దారు గోపిరెడ్డి ఉన్నారు

విద్యార్థులు విద్యారంగ పరిరక్షణకై

పోరాటాలకు సిద్ధం కావాలి

- ఏఐఎస్ఎఫ్ చిత్తూరు జిల్లా కన్వీనర్ ప్రవీణ్ కుమార్

విశాలాంధ్ర -చిత్తూర : విద్యార్థులు విద్యారంగ పరిరక్షణ కై పోరాటాలకు సిద్ధంగా ఉండాలని చిత్తూరు జిల్లా ఏఐఎస్ఎఫ్ కన్వీనర్ ప్రవీణ్ కుమార్ పిలుపునిచ్చారు. సోమవారంచిత్తూరు లోని ఎస్సీ బాలుర కళాశాల హాస్టల్ నందు ఏ ఎస్ ఎఫ్89వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలను నిర్వహించారు ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ. ఉద్యమాలలో ఉద్భవించిన సమరశీల ఉద్యమాల సారధి, సూర్యుడు అస్తమించని బ్రిటీషు పాలకుల నుండి మన దేశాన్ని విముక్తి చేయడానికి బ్రిటీషు పాలకులను తరిమికొట్టి స్వాతంత్రోద్యమంలో దేశం కోసం ప్రాణాలు త్యాగం చేసి ఉద్యమాన్ని నిర్మించిన ఏకైక విద్యార్థి సంఘం అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ అని తెలిపారు.స్వాతంత్రం మా జన్మహక్కుఅని భారతజాతి ఎలుగెత్తి నినదిస్తున్న తరుణంలో పొత్తిళ్లలోనే పిడికిలి బిగించి 1936 ఆగస్టు 12న ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నో నగరంలో బెనారస్ విశ్వవిద్యాలయంలో ఊరికొయ్యలను ముద్దాడి దేశం కోసం ప్రాణత్యాగం చేసిన భగత్ సింగ్ స్ఫూర్తిగా ఆవిర్భవించిందని నాటినుండి నేటి వరకు దేశాన్ని ప్రగతి పథం వైపు నడిపించడానికి, హాస్టల్స్ స్కూల్స్ కళాశాలల్లో విద్యార్థులు పడుతున్న సమస్యల పరిష్కారం కోసం ,అమ్మాయిలపై జరుగుతున్న ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ ,అఘాయిత్యాలకు వ్యతిరేకంగా అమ్మాయిలకు అండగా పోరాట మార్గాన్ని ఎంచుకుందని విద్యార్థులకు తెలిపారు. సమరశీల విద్యార్థి ఉద్యమాల నిర్మాణంలో నిమగ్నమైన అఖిలభారత విద్యార్థి ఫెడరేషన్ 88 సంవత్సరాలు పూర్తిచేసుకుని 89వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా విద్యార్థి మిత్రులకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఇదే స్ఫూర్తి తో విద్యను వ్యాపారం గా మారుస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. జాతీయ జెండా ను ఎలా పట్టుకోవాలో తెలియని వాళ్ళు, ఆర్ఎస్ఎస్ ఆఫీసు లపై జాతీయ జెండా ను ఎగురవేయని వాళ్ళు ఈ రోజు జాతీయ జెండాను ఎగురవేయాలని పిలుపునిస్తుంటే హాస్యాస్పదంగా ఉందని కాబట్టి ఈ దేశానికి నిజమైన వారసులు దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రాణాలు అర్పించిన ఏ ఐ ఎస్ ఎఫ్ సంఘ నాయకులేనని తెలిపారు ప్రస్తుతం మోడీ ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానం తీసుకువచ్చి విద్యను ప్రైవేటీకరణ కార్పొరేట్ ఈకరణ కషాయీకరణ చేయడానికి కుట్ర చేస్తూ దేశానికి పూర్వయిన పూలే,భగత్ సింగ్,అంబేద్కర్, పెరియార్,నారాయణ గురు వంటి వారి జీవిత చరిత్రలను డార్విన్ సిద్ధాంతాలను పాఠ్యాంశాల నుండి తొలగించి బ్రిటిష్ వారికి తొత్తుగా వ్యవహరించిన సవర్కర్ జీవిత చరిత్రను చేర్చి దేశ చరిత్రను వక్రీకరిస్తూ బాల్యం నుంచే విద్యార్థుల మెదడులోకి మతతత్వ భావజాలాన్ని నింపుతున్నారని అటువంటి నూతన జాతీయ విద్యా విధానం పట్ల విద్యార్థులందరూ ఏకతాటిపై కలసి పోరాటాలు చేయవలసిన అవసరం ఆవశ్యకత ఉందన్నారు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్య వ్యతిరేక విధానాల వల్ల ప్రభుత్వ విద్య పూర్తిగా నిర్వీర్యం చేసే కుట్ర జరుగుతుందని ఈ విద్య వ్యతిరేక విధానాలకు తిప్పి కొట్టే విధంగా పోరాటాలకు విద్యార్థులు సిద్ధం కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు చైతన్య, సాయిరాం రెడ్డి, రెడ్డి ప్రసాద్ జయరాం చక్రవర్తి సాంబశివ మణిధర్,విద్యార్థులు పాల్గొన్నారు.

వికసిత ఆంధ్రప్రదేశ్ సాధనే

కూటమి సర్కార్ సంకల్పం

- చిత్తూరు ఎంపీదగ్గుమళ్ళ ప్రసాద్ రావు

విశాలాంధ్ర -చిత్తూర్ : నూతన పారిశ్రామిక యుగానికి ఆంధ్ర ప్రదేశ్ చేరువుగా ఉందని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ల ప్రసాదరావు ఓ ప్రకటనలో తెలియజేశారు. ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు దార్శనికతే రాష్ట్ర ప్రగతికి బాటలు వేసిందన్నారు.ఢిల్లీ పార్లమెంట్ సమావేశాలకు హాజరైన చిత్తూరు ఎంపి సోమవారం ఆంధ్ర ప్రదేశ్ పురోభివృద్ధి పై స్పందించారు. ఏపీ అభివృద్ధికి సంబంధించిన కీలక అంశాలను ఆయన వివరించారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ఎన్డీఏ సర్కార్ అన్ని రకాల సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉందని చెప్పారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ నుంచి కేంద్ర మంత్రులంతా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి విషయంలో కీలక భూమిక పోషించనున్నారని ఆయన తెలిపారు.వికసిత ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నారని చెప్పారు. వీరి నేతృత్వంలోఆంధ్ర ప్రదేశ్ భారత దేశంలోనే ఒక ప్రధాన పారిశ్రామిక కేంద్రంగా మారడానికి సిద్ధంగా ఉందని వివరించారు. గూగుల్, యూట్యూబ్‌తో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సహకారం, ముఖ్యమంత్రి చంద్రబాబు సారధ్యంలో , సాంకేతిక అభివృద్ధి కోసం వ్యూహాత్మక భాగస్వామ్యాలను ఏర్పరచడం, డిజిటల్ మౌలిక సదుపాయాలను పెంపొందించడం, నైపుణ్యాభివృద్ధిని అభివృద్ధి చేయడం, సమర్థవంతమైన పాలన కోసం సాంకేతికతను ఉపయోగించడం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. వ్యవసాయం, ఆరోగ్య సంరక్షణ, సుస్థిరత, డిజిటల్ క్రెడిట్ ద్వారా స్టార్టప్‌లు, ఎమ్మెస్ ఎం ఇమద్దతు ఇవ్వడంలో అప్లికేషన్‌లను పరిష్కరిస్తూ, అమరావతిలో అకాడమీని, కోసం ఒక అవగాహన ఒప్పందాన్ని ప్రతిపాదిస్తూ, రాష్ట్ర పురోగతిని ప్రతినిధులు ప్రశంసించడం అభినందనీయమన్నారు. వ్యూహాత్మక రోడ్‌మ్యాప్‌లో సమగ్ర పారిశ్రామిక విధానాలు, ఎన్ఎస్ఎల్ మద్దతు, ఫుడ్ ప్రాసెసింగ్ రంగం, ఎలక్ట్రానిక్స్, ఐటి టెక్స్‌టైల్స్‌లో ఏపి పురోగతిని సాధించిందని ఆయన చెప్పారు. పెట్టుబడి వాతావరణాన్ని మెరుగుపరచడం, పారిశ్రామికవేత్తలతో నమ్మకాన్ని పునర్నిర్మించడం, కీలకమైన పారిశ్రామిక సమూహాలు, నోడ్‌లను అభివృద్ధి చేయడం ద్వారా, ఆంధ్రప్రదేశ్ తన విస్తారమైన సామర్థ్యాన్ని అన్‌లాక్ చేయగలదన్నారు .

నేడే షార్‌లో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పర్యటన

విశాలాంధ్ర - సూళ్లూరుపేట : తిరుపతిజిల్లాలోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ శ్రీహరి కోట రాకెట్ ప్రయోగకేంద్రం లో జరిగే జాతీయ అంతరిక్ష వేడుకలకు మంగళ వారం ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ముఖ్య అతిథిగా పాల్గొననున్నారు. హైదరాబాదు నుండి రేణిగుంటకు విమానంలో విచ్చేసి ,రేణిగుంట విమానాశ్రయం నుండి ప్రత్యేక హెలికాప్టర్ లో ఉదయం 9 గంటలకు ఆయన షార్ సెంటర్ కు చేరుకుంటారు , నక్షత్ర గెస్ట్ హౌస్ లో బస చేస్తారు ,అనంతరం కురు ప్ ఆడిటోరియం లో జరిగే స్పేస్ డే కార్యక్రమం లో ఉపము ఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పాల్గొంటారు ,ఈ కార్యక్రమం అనం తరం షార్ లోని రాకెట్ ప్రయోగ వేదికను ఆయన సందర్శి స్తారు,అనంతరం తిరిగి హెలికాఫ్టర్లో రేణిగుంటకు చేరుకోవడం జరుగుతుంది, ఇస్రో చైర్మన్ సోమనాథ్ అధ్వర్యం లో ఉపముఖ్యమంత్రి కార్యక్రమ ఏర్పాట్లను ఇస్రో నిర్వహిస్తుంది.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా యావన్మంది ప్రజానికానికి తెలియజేయునది ఏమనగా మా కక్షిదారుడైన **చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్స్ & ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ బ్రాంచ్ మేనేజర్, లాల్‌బాగ్ బ్రాంచ్, బెంగళూరు** వారి సూచనమేరకు ఇచ్చిన భోగట్టా ప్రకారం బెంగుళూరు సిటీ, డి.నెం.544, 13వ బి-క్రాస్, 5వ సెక్టార్, హెచ్.ఎస్.ఆర్.లేఅవుట్‌లో కాపురముండు శ్రీమతి డి.జయలక్ష్మి, భర్త దేవిరెడ్డి సురేంద్రనాథ్ రెడ్డికి సంబంధించిన ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తికి సంబంధించిన లింక్ డాక్యుమెంట్స్ నెం. 998/1986 తేది 24-02-1986 సర్వేనెం. 12/1, వార్డునెంబర్ 13, పెద్దకాపులేఅవుట్, తిరుపతి అర్బన్, తిరుపతి జిల్లా, స్థిరాస్తికి సంబంధించిన లింక్ డ్యాకుమెంట్స్ దారిపోయినవి. సదరు డాక్యుమెంట్స్ ఎంత వెతికినను దొరకలేదు. సదరు డాక్యుమెంట్స్ ద్వారా డి. జయలక్ష్మి ఈ క్రింది షెడ్యూలుపై నకలు పత్రము ద్వారా లోన్ మంజూరు చేయుటలో ఎవ్వరికైననూ ఎలాంటి అభ్యంతరములు ఉన్నచో ఏడు రోజులలోగా మీకు గల అభ్యంతరములను వ్రాతపూర్వకముగా తెలియపరచవలసినది. లేని ఎడల ఎటువంటి అభ్యంతరములు లేవని భావించి లోను మంజూరు చేయబడును.

షెడ్యూలు : చిత్తూరు జిల్లా, శ్రీ బాలాజి రి.డి., తిరుపతి సబ్.డి., తిరుపతి అర్బన్ మండలం, నెం.29, తిరుపతి రెవిన్యూ విలేజ్ మరియు గ్రామ లెక్కధాఖలా, తిరుపతి టౌన్, మున్సిపల్ వార్డు నెం.13, పెద్దకాపులేఅవుట్, రెసిడెన్షియల్ ఏరియా, సర్వేనెం. 12/1 దీనికి డోర్ నెం. 13-6-600/44/157/9, దీనికి గల హద్దులు, ఉత్తరం : అప్పారావుకు సంబంధించిన ఖాళీజాగా, దక్షిణం: రోడ్డు, తూర్పు : సుబ్బారాయుడు ఇళ్ళు, పడమర: పద్మావతమ్మ జాగా, దీనికి తూర్పు - పడమర : 24అ॥లు, ఉత్తరం - దక్షిణం : 38అ॥లు వెరసి మొత్తం 900 చ॥అ॥లు లేదా 100 చ॥గ॥లు కలిగిన ఈ జాగా తిరుపతి మున్సిపాలిటీలోయున్నది ఇళ్ళు.

నగరం సునీల్ కుమార్, అడ్వకేట్,కుమ్మరితోపు,తిరుపతి

18న శ్రీవారి ఆలయంలో కల్యాణోత్సవం రద్దు

విశాలాంధ్ర- తిరుపతి సిటీ: తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో ఆగస్టు 18వ తేదీన శ్రీవారి కల్యాణోత్సవంను టీటీడీ రద్దు చేసింది. ఆగస్టు 15 నుంచి 17వ తేదీ వరకు శ్రీవారి ఆలయంలో పవిత్రోత్సవాలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఆలయంలోని సంపంగి ప్రాకారంలో వైదిక కార్యక్రమాలు 17వ తేది రాత్రి వరకు జరగనున్నాయి. ఈ కారణంగా 18వ తేదీ కళ్యాణోత్సవాన్ని టీటీడీ రద్దు చేసింది. భక్తులు ఈ మార్పును గమనించాలని టీటీడీ కోరింది.

ప్రభుత్వ పాఠశాలలను నిర్వీర్యం చేసే
వర్క్ అడ్జస్ట్ మెంట్‌ను వ్యతిరేకిస్తున్నాం:ఎస్టీయూ

విశాలాంధ్ర - వెంకటగిరి : ఉపాధ్యాయులను సర్దుబాటు ప్రక్రియలో భాగంగా బలవంతంగా బదిలీలకు రంగం సిద్ధం చేసిన ప్రభుత్వం విద్యా బోధనకు ఆటంకం కలిగించే విధంగా ఉండడమే కాకుండా విద్యార్థుల నాణ్యమైన విద్యకు దూరం చేయడానికి, ప్రభుత్వ విద్యా రంగాన్ని మరింత బలహీన పరచడానికి సర్దుబాటు ప్రక్రియను తెర పైకి తీసుకొని వచ్చి విద్యార్థులను, ఉపాధ్యాయులను ఆందోళనకు గురి చేస్తోంది. సర్దుబాటు ప్రక్రియను నిలుపుదల చేసి పదోన్నతులు, బదిలీలు చేపట్టాలని విద్యాశాఖ మంత్రి ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం 117 రద్దు చేయాలని కోరుచున్నామని అసంబద్ధంగా ఉన్న ఉపాధ్యాయుల పని సర్దుబాటును ఆపాలన్నారు. 117 జీవోను రద్దు చేయకుండా ఉపాధ్యాయుల పని సర్దుబాటు చేపడితే ప్రాథమిక పాఠశాలలో ప్రాథమిక పాఠశాలలకు మరణశాసంగా మారుతుందన్నారు. ప్రాథమిక ఉన్నత పాఠశాలలో విద్యార్థుల సంఖ్య మూడవ తరగతి నుండి 8వ తరగతి వరకు 50 మంది ఉన్నారని ఇద్దరు ఎస్జీటీలతో బోధించమనడం ఎంతవరకు న్యాయం అని తిరుపతి జిల్లా ఎస్టియు జిల్లా అధ్యక్షులు కే రమేష్ బాబు ప్రశ్నించారు ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల సంఖ్య 20 మంది ఉన్నారని ఇద్దరు ఉన్నటువంటి సెకండ్ గ్రేట్ ఉపాధ్యాయులలో ఒకరిని సర్ ప్లస్ గా చూపించి 6 మంది విద్యార్థులు 9 మంది విద్యార్థులు 11 మంది విద్యార్థులు ఉన్నటువంటి కొన్ని ప్రాథమిక పాఠశాలలకు ఇద్దరి ఉపాధ్యాయులు కేటాయించడం ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు ఈరోజు అన్ని క్యాడర్లలో క్లియర్ వేకెన్సీలు ఎన్ని ఉన్నాయో అంతమందిని తక్కువ రోల్ నుండి ఎంతవరకు కటాపు వస్తే అంత మందిని తీసుకుని సర్దుబాటు చేయాలన్నారు.

ఎమ్మార్వోను సన్మానించిన మాల మహానాడు నాయకులు

విశాలాంధ్ర - పుంగనూరు: మండల ఎమ్మార్వోగా బాధ్యతలు చేపట్టిన రామును మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి అశోక్ ఆధ్వర్యంలో సోమవారం రోజున ఘనంగా సన్మానించడం జరిగింది ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ ఎమ్మార్వోగా బాధ్యతలు చేపట్టిన రాము ప్రజా సమస్యల పట్ల ఎప్పటికప్పుడు పనిచేయాలని కోరుతున్నామన్నారు ముఖ్యంగా రైతులు దళితుల భూముల సంరక్షణ కొరకు ఎమ్మార్వో కృషి చేయాలని కోరుతున్నామన్నారు ఈ కార్యక్రమంలో నాగరాజా భాస్కర్ రమేష్ రెడ్డి రాజు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన కలవగుంట భరత్ రెడ్డి

విశాలాంధ్ర-తొట్టంబేడు: ప్రముఖ సంఘ సేవకులు కలవగుంట భరత్ రెడ్డి సోమవారం నూతన వధూవరులను ఆశీర్వదించారు. తొట్టంబేడు మండలం రాంబట్లపల్లె గిరిజనకాలనీకి చెందిన సుభాషిణి, మణికంఠకు ఇటీవల వివాహం జరిగింది. దీంతో వారి ఇంటివద్దకు కలవగుంట భరత్ రెడ్డి వెళ్లి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియచేశారు. నూతన వధూవరులు సుఖసంతోషాలతో ఉండాలని ఆయన కోరుకున్నారు.

వరలక్ష్మీ వ్రతం కరపత్రాలను ఆవిష్కరించిన టీటీడీ ఈవో

విశాలాంధ్ర-తిరుపతి సిటీ: తిరుచానూరులోని శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో ఆగస్టు 16వ తేదీ జరుగనున్న వరలక్ష్మీ వ్రతం కరపత్రాలను సోమవారం టీటీడీ ఈవో శ్యామలరావు ఆవిష్కరించారు. తిరుపతిలోని టీటీడీ పరిపాలనా భవనంలోని ఈవో కార్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ, తిరుచానూరులోని ఆస్థాన మండపంలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు వరలక్ష్మీ వ్రతం జరుగనుందన్నారు. అదే రోజున సాయంత్రం 6 గంటలకు శ్రీ పద్మావతి అమ్మవారు స్వర్ణరథంపై ఆలయ నాలుగు మాడవీధులలో భక్తులకు దర్శనమిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీటీడీ ఆదనపు ఈవో వెంకయ్య చౌదరి, జేఈవోలు గౌతమి, వీరబ్రహ్మం, సీవీఎస్వో శ్రీధర్, ఆలయ డెప్యూటీ ఈవో గోవింద రాజన్ పాల్గొన్నారు.

అక్రమ జల్లి క్వారీని సీజ్ చేయాలని ధర్నా

విశాలాంధ్ర - పలమనేరు : పలమనేరు రూరల్ మండలం కొల మాసనపల్లి పంచాయితీ మాదిగ బండ వద్ద ప్రభుత్వము నుండి ఎటువంటి అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న జనార్ధన్ నాయుడు జల్లి క్వారీని వెంటనే సీజ్ చేయాలని పలమనేరు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి నాయకులు డిమాండ్ చేశారు. అందులో భాగంగా సోమవారం పట్టణంలోని మైన్స్ కార్యాలయం ముందు బైటాయించి నినాదాలు చేస్తూ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు బాలాజీ నాయుడు, ప్రహల్లాద, చెంగారెడ్డి మాట్లాడుతూ జనార్ధన్ నాయుడు స్థానికుడు కాదని కర్ణాటక రాష్ట్రం కేజీఎఫ్ ప్రాంతానికి చెందిన వాడని తెలిపారు. అతను కర్ణాటక, ఆంధ్ర రాష్ట్రంలో, కుప్పం, శాంతిపురం పరిసర ప్రాంతాల్లో ప్రజలకు అవసరాల నిమిత్తం అధిక వడ్డీలకు డబ్బులు ఎరచూపి వారి భూములను లాక్కున్న సందర్భాలు అనేక మున్నాయని ఆరోపించారు. ఇక్కడ నకిలీ ఆధార్ కార్డుతో రైతులు వద్ద నుండి అన్యాయంగా లాగేసిన భూములను స్థానికుడు అంటూ నమ్మ పలుకుతూ చలామనివుతున్నాడని తెలిపారు. అదే తరహాలో మాదిగ బండ వద్ద శరత్ కుమార్ అనే వ్యక్తి క్వారీ నిర్వహిస్తుంటే అతనిపై దౌర్జన్యం చేసి సుమారు 200 లోడ్లు జల్లిని రాత్రికి రాత్రే తన అనుచరులు సహాయంతో జనార్ధన్ నాయుడు ఇతరులకు అమ్ముకున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంపై రెండు నెలల క్రితం శరత్ కుమార్ పలమనేరు పోలీసులకు జనార్ధన్ నాయుడు పై ఫిర్యాదు చేశారు. ఎటువంటి సంబంధం లేని జనార్ధన్ నాయుడు క్వారీకి విద్యుత్ శాఖ అధికారులు ఎలా అనుమతులు ఇస్తారని ఆగ్రహించిన వైయస్ఆర్సీపీ నాయకులు పలమనేరు ఎడి కార్యాలయం ముందు అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ బైటాయించి ధర్నా నిర్వహించి వెంటనే విద్యుత్ కనెక్షన్లను రద్దు చేయాలని మెమోరండం సమర్పించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు బాలాజీ నాయుడు , చెంగారెడ్డి, రాజారెడ్డి, ప్రహల్లాద, గోవిందస్వామి, మునస్వామి, తదితరులు పాల్గొన్నారు.

దొంగతనం కేసులో బాల నేరస్థుడికి జైలు

విశాలాంధ్ర - తిరుపతి రూరల్ : తిరుపతి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన చోరీ కేసులో మైనర్‌కు ఏడాది పాటు జైలు శిక్ష విధిస్తూ తిరుపతి జువైనల్ జస్టిస్ బోర్డు తీర్పును వెల్లడించింది. చిత్తూరుకు చెందిన బాలుడు తిరుపతి రూరల్ ప్రాంతంలో చోరీ చేశాడు.పోలీసులు కేసు నమోదు చేసి అతన్ని అరెస్ట్ చేశారు.దీనిపై విచారణ జరిపిన తిరుపి జువెనైల్ జస్టిస్ బోర్డు నిందితుడికి ఏడాది జైలు శిక్ష విధిస్తూ సోమవారం తీర్పు వెలువరించింది. కేసు నిరూపణకు విశేష కృషిచేసిన తిరుపతి రూరల్ పోలీసులు, పీపీలు,కోర్టు మానిటరింగ్ సిస్టం సిబ్బందిని జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు అభినందించారు.ఇతర కేసుల్లో సైతం బాధితులకు న్యాయం చేస్తూ నేరస్తులకు శిక్ష పడేటట్లు పనిచేయాలని సూచించారు. నేరం చేసిన వారికి శిక్ష పడేలా చేసినప్పుడే బాధితులకు పూర్తి న్యాయం చేసిన వారు అవుతామని,అప్పుడే పోలీసు వ్యవస్థపై ప్రజలకు సదాభిప్రాయం కలుగుతుందని ఎస్పీ అన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

- గూడూరు ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్

విశాలాంధ్ర-గూడూరు : గూడూరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం ప్రజ విజ్ఞప్తుల దినం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ పాల్గొని ప్రజల నుండీ వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్ళి త్వరిత గతిన పరిష్కరిస్తామన్నారు. అధికారులు ప్రజలు సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. అనంతరం పలువురు వినతి పత్రాలు అందచేశారు.అనంతరం ప్రైవేట్ పాఠశాలల ప్రిన్సిపాల్ లు కలసి టీచర్స్‌డే రోజున అతిథిగా తమ పాఠశాలకు రావాలని కోరారు.

గ్రామ పంచాయతీల అభివృద్ధికై
ప్రణాళికలు సిద్ధం చేయాలి:ఎంపిడివో

విశాలాంధ్ర-పాకాల: పాకాల మండలంలోని గ్రామ పంచాయతీల అభివృద్ధికై సర్పం చులు, పంచాయతీ కార్యద ర్శులు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఎంపీడీవో ప్రభాకర్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మండలంలోని సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులకు మూడు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ పంచాయతీల సమగ్ర అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వం మూడు రోజుల శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మూడు రోజుల పాటు సాగనున్న శిక్షణా కార్యక్రమంలో చెత్త నుండి సంపద తయారీ విధానం, గ్రామ పంచాయతీల అభివృద్ధికై సమగ్ర ప్రణాళికలు, 2024-25వ ఆర్థిక సంవత్సరానికి నిధుల వినియోగం తదితర అంశాలపై అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లోకనాథం, జడ్పిటిసి పద్మజా రెడ్డి, ఈఓఆర్డి మాలతి తదితరులు పాల్గొన్నారు.

దేశభక్తిని పెంపొందించేలా హర్‌ఘర్ తిరంగా

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: ఆజాదీ కా అమృత్ మహోత్సవంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని జిల్లా సచివాలయంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా అధికారులతో జిల్లా రెవెన్యూ అధికారి పెంచల కిషోర్ ప్రతిజ్ఞ చేయించారు. స్థానిక కలెక్టరేట్ నందు సోమవారం పర్యాటక శాఖ ఆధ్వర్యంలో నిరచించిన హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో డీఆర్ఓ, జిల్లా అధికారులు పాల్గొని జాతీయ జెండాలు చేతబూని దేశ భక్తి ప్రతిజ్ఞ చేశారు. అనంతరం హర్ ఘర్ తిరంగా క్యాన్వాస్ పై (ఫ్లెక్సీ పై) అందరూ అధికారులు సంతకాలు చేశారు. ఈ సందర్భంగా డీఆర్ఓ మాట్లాడుతూ దేశ భక్తి ప్రతి భారతీయునిలో పెంపొందించే దిశలో ఈ కార్యక్రమాలు మనం నిర్వహించుకుంటున్నామని ప్రతి ఒక్కరూ దేశ భక్తి భావనతో మెలగాలని సూచించారు. హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని మన జిల్లాలో విజయవంతం చేయాలని, ప్రతి కార్యాలయంలో జాతీయ జెండా ఎగురవేయాలని సూచించారు. కార్యక్రమంలో ప్రాంతీయ సంచాలకులు టూరిజం రమణ ప్రసాద్, జిల్లా పర్యాటక శాఖ అధికారి రూపేంద్రనాథ్ రెడ్డి, జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి బాల కొండయ్య, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

స్వాతంత్రదిన వేడుకల నిర్వహణపై జేసీ సమీక్ష

విశాలాంధ్ర తిరుపతి సిటీ: స్వాతంత్ర్యదిన వేడుకలను సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పక్కాగా ఏర్పాట్లు చేసి ఘనంగా నిర్వహించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ సూచించారు. స్థానిక కలెక్టరేట్లో సోమవారం డీఆర్ఓ పెంచల కిషోర్ తో కలిసి జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు సంబంధించి అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఈ నెల ఆగస్ట్ 15న పోలీసు పెరేడ్ గ్రౌండ్ నందు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమ ఏర్పాట్ల పూర్తి పర్యవేక్షణ చేయాలని ఆర్డీఓకు సూచించారు. పెరేడ్ గ్రౌండ్ నందు బందోబస్తు, జెండా వందనం, వేదిక అలంకరణను, కవాతు ఏర్పాట్లను పోలీస్ శాఖ, తుడా వారు వివిధ అంశాల సమన్వయంతో ఏర్పాట్లు ఉండాలని సూచించారు. జిల్లాలోని పలు శాఖలు సాధించిన ప్రగతి నివేదిక తయారీ, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ ను సమాచార శాఖ పర్యవేక్షించాలని తెలిపారు. ఇండిపెండెన్స్ డే ఏర్పాట్ల కొరకు కేటాయించిన పనులను ఎలాంటి లోపాలు లేకుండా సంబంధిత శాఖలు సక్రమంగా నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో ఆర్డీఓ నిశాంత్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

తిరుపతిలో కమిషనర్ విస్తృత తనిఖీలు

విశాలాంధ్ర-తిరుపతి సిటీ: తిరుపతి నగరంలోని పలు ప్రాంతాల్లో సోమవారం తెల్లవారుజాము నుంచి నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. స్థానిక లీలామహల్ కూడలి సమీపంలో మస్టర్ పాయింట్ వద్ద ముఖ ఆధారిత హాజరును పరిశీలించారు. అరగంటలోపు ఆలస్యంగా వచ్చినా తప్పకుండా హాజరు నమోదు చేసి విధులకు హాజరయ్యేలా చూడాలని, అంతకంటే ఎక్కువ సమయం లేటుగా వస్తే గైర్హాజరు అయినట్లు నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. తిమ్మినాయుడు పాలెం సమీపంలో ప్రజల కొరకు నూతనంగా పార్కు ఏర్పాటు చేసేందుకు స్థల పరిశీలన చేశారు. కమిషనర్ వెంట అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, మున్సిపల్ ఇంజినీర్ వెంకట్రామిరెడ్డి, డీఈ విజయకుమార్ రెడ్డి, హెల్త్ ఆఫీసర్ యువ అన్వేష్ రెడ్డి, డీసీసీ శ్రీనివాసులు రెడ్డి, ఏసీపీ బాల సుబ్రమణ్యం ఉన్నారు.

పోషకాహార తోటల పెంపకాలపై శిక్షణ

విశాలాంధ్ర-కార్వేటినగరం : రాస్ కృషి విజ్ఞాన కేంద్రం గృహ విజ్ఞాన శాస్త్ర విభాగం వారి ఆధ్వర్యంలో సోమవారం డాక్టర్ శ్రీలత శాస్త్రవేత్త కార్వేటినగరం, ఆర్కేవిబి పేట దళితవాడ లోని గ్రామీణ మహిళలకు వర్షాకాహార తోటల పెంపకం పైన ప్రతి అంగన్వాడీ కేంద్రంలో ఈ తోట సేంద్రియ పద్ధతిలో పండించి వాటిని కేంద్రంలో నిలబడ్డ దారులకు పోషకాహారం అందించాలని, అలాగే గ్రామంలో ప్రతి ఇంటికి కూడా శ్వాసకాహార తోటలో పెంచుకోవాలని పోషకాహార విజ్ఞానము, పోషకహార తోటలను ఎలా పెంచుకోవాలి జ్ఞానాన్ని అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ మహిళలు,అంగన్వాడీ కార్యకర్తలు కుమారి, లబ్ధిదారులను వ్యవసాయ మహిళలు ఆహారలపై అవగాహన అందించారు.

మాన్యువల్ స్కావెంజర్స్, ఇన్ శానిటరీ లెట్రిన్ పై సర్వే

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: తిరుపతి జిల్లాలో మాన్యువల్ స్కావెంజర్స్, ఇన్సానిటరీ లెట్రిన్ పై సర్వే చేస్తున్నట్లు జిల్లా ఎస్సి సంక్షేమ, సాధికారిత అధికారి చెన్నయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మున్సిపాలిటీలలో మున్సిపల్ అధికారులు, పంచాయతీలలో పంచాయతీ అధికారులు ఈ సర్వే చేస్తున్నట్లు ఆయన ప్రకటనలో పేర్కొన్నారు. ఆయా ప్రాంతాల్లో ఎవరైనా మాన్యువల్ స్కావెంజర్స్ ఉన్నట్లయితే ఆయా మున్సిపల్ అధికారులను లేదా పంచాయతీ అధికారులను సంప్రదించాలని సూచించారు. అది సాధ్యం కాని పక్షంలో జిల్లా ఎస్సి సంక్షేమ కార్యాలయంలో వివరాలను సమర్పించాలని ఆయన కోరారు.

టీటీడీకి రూ.4.10 లక్షల విలువైన ఎరువులు విరాళం

విశాలాంధ్ర - తిరుపతి : టీటీడీ ఉద్యానవన విభాగానికి కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ సంస్థ వారు రూ.4.10 లక్షల విలువైన ఎరువులను సోమవారం విరాళంగా అందించారు. కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ వైస్ ప్రెసిడెంట్ సత్యనారాయణ, ఆర్ఎం రమణారెడ్డి, మార్కెటింగ్ ఆఫీసర్ మురళి ఈ మేరకు ఎరువులను తిరుమలలోని కల్యాణవేదిక వద్ద గల ఉద్యానవన విభాగం కార్యాలయంలో డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసులుకు అందజేశారు. తిరుమల, తిరుపతిలోని ఉద్యానవనాల్లో మొక్కల పెంపకానికి ఈ ఎరువులను వినియోగిస్తారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు మధు, అనిల్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

జనజీవన గీతం జానపదం

విశాలాంధ్ర-యర్రావారిపాళ్యం: జనజీవన గీతం మన జానపదం అని తిరుపతి జిల్లా మనసంస్కృతి కళా సంస్థ ప్రధాన కార్యదర్శి రెడ్డప్ప అన్నారు. మండలంలోని తలకోన సిద్దేశ్వరస్వామి సన్నిధిలో మన సంస్కృతి కళా సంస్థ ఆధ్వర్యంలో వి.ట భజన కార్యక్రమాలను నిర్వహించారు . ఈ కార్యక్రమానికి మన సంస్కృతి కళా సంస్థ అధ్యక్షులు సహదేవ నాయుడు గురువుల వెంకటరమణ, నాగరాజమ్మ ఆధ్వర్యంలో భజనపాటలు, పల్లె పాటలను కళాకారులు ఆలపించారు. అధ్యక్షులు సహదేవ నాయుడు కార్యక్రమంలో పాల్గొన్న కళాకారులను సన్మానించారు.

ఇంజనీరింగ్ విద్యార్థి భౌతికకాయానికి ఎమ్మెల్యే నివాళి

విశాలాంధ్ర -పిచ్చాటూరు : రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కేవీపీ పురం మండల తెలుగుదేశం నేత కిరణ్ యాదవ్ కుమారుడు యుగేష్ భౌతికకాయానికి ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం నివాళు లర్పించారు. సోమవారం సాయంత్రం విద్యార్థి స్వగ్రామమైన కేవిబి పురం మండలం కోవనూరుకు ఎమ్మెల్యే చేరుకొని యుగేష్ భౌతిక కాయానికి నివాళి అర్పించారు. విద్యార్థి తండ్రి, టిడిపి సీనియర్ నేత కిరణ్ యాదవ్, కుటుంబ సభ్యుల రోదనలు చూసి ఎమ్మెల్యే కళ్ళు చెమ్మగిల్లాయి. మృతి చెందిన విద్యార్థి తండ్రి కిరణ్ యాదవ్‌కు, కుటుంబ సభ్యులకు దేవుడు మనోధైర్యాన్ని కల్పించాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. యుగేష్ తల్లిదండ్రులను ప్రభుత్వం, తెలుగుదేశం పార్టీ అన్నీ విధులుగా ఆదుకుంటుందని ఎమ్మెల్యే భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నూతన జాతీయ విద్యావిధానానికి వ్యతిరేకంగా విద్యార్థి లోకం ఉద్యమించాలి

- ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జి.శశి కుమార్

విశాలాంధ్ర - గూడూరు : ఏఐఎస్ఎఫ్ 89 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక గూడూరు పట్టణంలోని ఎస్.కె.ఆర్ డిగ్రీ కళాశాల నందు విద్యార్థులతో కలిసి జండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జి శశి కుమార్ పాల్గొని జెండా ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా శశి కుమార్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా విద్యారంగ సమస్యల పైన ఏఐఎస్ఎఫ్ చేస్తున్నటువంటి పోరాటాల గురించి విద్యార్థులకు తెలియజేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్నటువంటి విద్యా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా విద్యార్థి లోకం ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అంతేకాకుండా కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం విద్యార్థులకు చిన్న వయసు నుండే మతోన్మాద భావజాలం మెదడులోకి ఎక్కించి ఈ దేశాన్ని మతోన్మాదం వైపు నడిపించడం కోసం చిలక పంచాంగం, జ్యోతిష్యం మతోన్మాదానికి సంబంధించిన అంశాలను విద్యా విధానంలోకి తీసుకువచ్చి నూతన జాతీయ విద్యా విధానం పేరుతో విద్యా విధానాన్ని పూర్తిగా భ్రష్టు పట్టించే ప్రయత్నాలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. వీటిని విద్యార్థులు తిప్పి కొట్టి నూతన జాతీయ విద్యా విధానానికి వ్యతిరేకంగా విద్యార్థులు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఏ. ఐ.ఎస్.ఎఫ్ నియోజక వర్గ నాయకులు ప్రమోద్, ప్రణయ, సుమంత్, ముకేష్, మహిళ నాయకురాలు హారిక, రెడ్డెమ్మ, జ్యోష్ణ, లీలావతి, నందిని పాల్గొన్నారు.

పారిశుధ్యంపై దృష్టి పెట్టండి

విశాలాంధ్ర -ఓజిలి: మండల కేంద్రమైన ఓజిలి మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం మండల విస్తరణ అధికారి మోహన్ ఆధ్వర్యంలో సర్పంచులకు, గ్రామ పంచాయితీ కార్యదర్శులకు పారిశుధ్యం పై అవగాహన సదస్సు జరిగినది. ఈ సందర్భంగా పంచాయతీ విస్తరణ అధికారి మోహన్ మాట్లాడుతూ మండలంలోని 26 పంచాయతీలో ఉన్న 49 గ్రామాలలో పారిశుధ్యం పై దృష్టి సారించాలన్నారు, తాగునీరు కలుషితం కాకుండా పైపులైన్లు లీకేజీలను అరికట్టాలన్నారు. ప్రతి ఒక్కరు మరుగుదొడ్డను ఉపయోగించే విధంగా ప్రజల్లో అవగాహన కలిగించాలని మోహన్ తెలియజేశారు. సకాలంలో త్రాగునీటి ట్యాంకులలో బ్లీచింగ్ కలిపి విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన తెలియజేశారు. కార్యక్రమంలో పంచాయతీ సర్పంచులు, ఆర్డబ్ల్యూఎస్ ఏ. ఈ సుమన్ రెడ్డి ,ఏపీఎం నిర్మల గ్రామ పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

మహిళ మృతి

విశాలాంధ్ర-కార్వేటినగరం: బతుకు భారమై మహిళ మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలోని చాకలివాని గుంట ఎస్టీ కాలనీలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. చాకలివాని గుంట ఎస్టీ కాస్ట్ కాలనీకి చెందిన వరలక్ష్మి (42) ఆమె భర్త 10 సంవత్సరాల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. మృతురాలి కుమారుడు శ్యామ్ గోవాలో కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. అయితే గత నాలుగు రోజుల క్రితం ఒంటరి జీవితాన్ని జీర్ణించుకో లేక ఎస్టీ కాలనీకి సమీపంలోని మామిడి తోటలో ఉరివేసుకుని మృతి చెందింది. అయితే వరలక్ష్మి కనిపించక పోవడంతో ఆమె సోదరుడు మనోహర్ తన సోదరి వరలక్ష్మి కనిపించ లేదని ఫిర్యాదు చేశారు. అయితే సోమవారం ఉదయం గ్రామానికి సమీపంలోని మామిడి తోటలో గుర్తు తెలియని మహిళా మృత దేహం ఉన్నట్లు స్థానికులు గుర్తించడంతో ఆమె సోదరుడు మనోహర్ సంఘటనా స్థలానికి చేరుకుని కుళ్లిపోయి చెట్టుకు చేలాడుతున్న మహిళా మృత దేహానికి ఉన్న దుస్తువులు గుర్తించి వరలక్ష్మిగా గుర్తించారు. దీంతో పోలీసులకు సమాచారం అందించడంతో అక్కడి చేరుకున్న పోలీసులు సంఘటన స్థలంలోనే పోస్టుమార్టం నిర్వహించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏ.ఎస్.ఐ మునిక్రిష్ణ తెలిపారు.

ఆర్థిక వనరులు సమకూర్చుకోవడం ద్వారా

అభివృద్ధి పనులు చేసుకోవాలి

సర్పంచులు,సెక్రటరీల శిక్షణ కార్యక్రమంలో ఎంపీడీవో

విశాలాంధ్ర-సత్యవేడు: ప్రతి పంచాయతీలోనూ ఆర్థిక వనరులు సమకూర్చుకోవడం ద్వారా అభివృద్ధి పనులు చేపట్టాలని సత్యవేడు ఎంపీడీవో చంద్రశేఖర్ సూచించారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ సర్పంచులు, సెక్రటరీల మూడు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. .ఈ సందర్భంగా ఎంపీడీవో చంద్రశేఖర్ మాట్లాడుతూ నెలకు ఒకసారి పంచాయతీ సమావేశాన్ని నిర్వహించాలన్నారు. లేదంటే కనీసం 90 రోజుల్లోపు తప్పనిసరిగా పాలకమండలి సమావేశం జరగాలన్నారు. ముఖ్యంగా ప్రతి పంచాయతీలోనూ ఇంటి పన్నులను 100 శాతం వసూలు చేసే బాధ్యత ఆయా పంచాయతీ కార్యదర్శులపై ఉన్నట్టు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ గోవిందస్వామి,సత్యవేడు పంచాయతీ సెక్రటరీ మునిరవికుమార్, పలువురు సర్పంచులు సెక్రటరీలు పాల్గొన్నారు.

తాహసిల్దార్‌గా వెంకటేశ్వర్లు బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ : ప్రజలకి అందుబాటులో ఉండి అన్ని సేవలు అందిస్తానని నూతనంగా బాధ్యతలుస్వీకరించిన వెంకటేశ్వర్లు అన్నారు. అలాగే ప్రజలు అధికారులు సహాయ సహకారాలు పూర్తిగా అందించాలని ఏ సమస్య అయినా సకాలంలో అందిస్తామని అన్నారు. జిల్లా అధికారులు ఆదేశాలు మేరకు పుత్తూరు నూతన తాసిల్దార్‌గా బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో టిఎన్టియూసి చిత్తూరు పార్లమెంట్ అధ్యక్షులు రావిళ్ల మాధవ నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు డి రవికుమార్, టిడిపి కోఆర్డినేటర్ యం ఈశ్వర్ యాదవ్, ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి వెంకటేష్,19వ వార్డు అధ్యక్షులు కే ఉమా శంకర్ రెడ్డి,మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కృష్ణమరాజు, మురళి, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు

ద్విచక్ర వాహనాల రాకపోకలపై ఆంక్షలు

విశాలాంధ్ర- తిరుపతి సిటీ: శ్రీవారి భక్తుల భద్రత దృష్ట్యా ఆగస్టు 12వ తేదీ సోమవారం నుంచి సెప్టెంబర్ 30వ తేదీ వరకు ఉదయం 6 నుంచి రాత్రి 9 గంటల వరకు మాత్రమే రెండు ఘాట్ రోడ్‌లలో ద్విచక్ర వాహనాల రాకపోకలను అనుమతించాలని టీటీడీ నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయం ఆగస్ట్ 12వ తేదీ సోమవారం నుంచి వెంటనే అమలులోకి వస్తుంది. టీటీడీ ఫారెస్ట్ డిప్యూటీ కన్జర్వేటర్ వివరాల మేరకు ఆగస్టు, సెప్టెంబర్ మాసాలలో వన్యప్రాణుల సంతానోత్పత్తి ఎక్కువగా ఉంటుంది. దీంతో క్రూర మృగాలు మొదటి ఘాట్ రోడ్డులో తరచుగా రోడ్లు దాటుతున్నాయి. భక్తులతో పాటు వన్యప్రాణుల ప్రయోజనాల దృష్ట్యా మానవ - జంతు సంఘర్షణను నివారించడానికి, సెప్టెంబర్ 30వ తేదీ వరకు ఉదయం 6 నుంచి రాత్రి 9 గంటల వరకు మాత్రమే ద్విచక్ర వాహనాలను మొదటి, రెండవ ఘాట్ రోడ్‌లలో అనుమతించాలని టీటీడీ నిర్ణయించింది. భక్తులు ఈ మార్పును గమనించి టీటీడీకి సహకరించాలని కోరింది.

టిటిడి అన్నదానానికి కూరగాయలు వితరణ

దగ్గరుండి తరలించిన కోలార్ ఎమ్మెల్యే మంజునాథ్

విశాలాంధ్ర–పలమనేరు :తిరుమల తిరుపతి దేవస్థానానికి నిత్యాన్నదాన సత్రానికి అవసరమైన కూరగాయలను కోలార్ ఎమ్మెల్యే మంజునాథ్ సొంత నిధులతో కొని సోమవారం తిరుమల అన్నదాన సత్రానికి తరలించారు. తిరుమలలో అన్నదాన సత్రానికి నిత్యం కూరగాయల అవసరమైనప్పుడల్లా తన సొంత నిధులతో పంపిస్తున్నారు. కూరగాయలను తిరుమలకు పంపించే దాతలలో మొదటి వరుసలో మంజునాథ్ ఉన్నారు. స్వామివారి అనుగ్ర హంతో నిత్యాన్నం కూరగాయలను తరలించేందుకు వాహనాన్ని సైతం ట్రస్ట్‌కు కొనిచ్చామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మిత్ర బృందం తిరుమల తిరుపతి దేవస్థాన వాహనానికి ప్రత్యేక పూజలు నిర్వహించి తిరుమలకు పంపించారు ఈ కార్యక్రమంలో శ్రీవారి సేవకులు కాపుపల్లి రవీంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రామచంద్రనాయక్‌కు నామినేటెడ్ పదవి ఇవ్వాలి

విశాలాంధ్ర-తిరుపతి సిటీ: పవన్ కల్యాణ్ వీరాభిమాని రామచంద్రనాయక్‌కు నామినేటెడ్ పదవి ఇవ్వాలని భారత యువజన వ్యవస్థాపక అధ్యక్షులు వినోద్ రాథోడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని అభ్యర్థించారు. తిరుపతి ప్రెస్ క్లబ్‌లో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... ఇండియా నుంచి కువైట్‌కు వలస వెళ్లిన ఎన్నారై జనసేన పార్టీ అధ్యక్షుడిగా రామచంద్రనాయక్ కొనసాగుతున్నారని చెప్పారు. గిరిజనులు అన్నా అని పిలిస్తే నేనున్నా అంటూ భరోసా కల్పించే వ్యక్తి అంటూ కొనియాడారు. రాష్ట్రంలో గిరిజనులు 47 లక్షల మంది ఉంటే వారికోసం ఎవరు చేయలేని విధంగా.. జనసేన పార్టీకి కోటి రూపాయలు విరాళం ఇచ్చారని అన్నారు. గిరిజనుల కోసం ఎన్నో సేవా కార్యక్రమాలను చేస్తున్న రామచంద్రనాయక్‌కు నామినేటెడ్ పదవి ఇస్తే ఆ పదవికే కళ చేకూరుతుందని కొనియాడారు. పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలను రాష్ట్రవ్యాప్తంగా ఒక్కరోజు చేస్తే.. రామచంద్రనాయక్ నెల రోజుల పాటు ఘనంగా చేయడం పవన్‌పై ఆయనకు ఉన్న అభిమానానికి నిలువెత్తు నిదర్శనమని అన్నారు. అటువంటి వీరాభిమానికి నామినేటెడ్ పదవిని కూటమి ప్రభుత్వం కట్టబెట్టాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో ఉదయగిరి సీతారాం, వినోద్ రాజ్, విగ్నేష్, తేజ, బాలు, తేజ, వరుణ్ నాయక్ పాల్గొన్నారు.

పాలకు గిట్టుబాటు ధర కల్పించే వరకు పోరాటం

విశాలాంధ్ర-తిరుపతి సిటీ: పాడి పరిశ్రమను నమ్ముకుని జీవిస్తున్న రైతులను నట్టేట ముంచేలా పాలకుల వ్యవహరిస్తున్నారని ఇది దుర్మార్గమైన చర్యని ఏఐకేఎంఎస్ రాష్ట్ర నాయకులు పాటూరి వెంకటరత్నం అన్నారు. తిరుపతి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్దకు సోమవారం ఉమ్మడి చిత్తూరు జిల్లా నుంచి పెద్ద ఎత్తున పాల రైతులు చేరుకున్నారు. తమ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా వారి పోరాటానికి మద్దతు పి.వెంకటరత్నం తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో అమూల్ సంస్థ రైతుల నుంచి పాలు కొనుగోలును ఆపివేస్తున్నట్లు జరుగుతున్న ప్రచారం వారిని ఆందోళనకు గురి చేస్తోందని అన్నారు. గత ప్రభుత్వం ఆధ్వర్యంలో అమూల్ సంస్థతో ఒప్పందం కుదుర్చుకొని పాల సేకరణ చేస్తున్నారని అన్నారు. మిగతా ప్రైవేట్ పాల డైరీలకన్నా అమూల్ సంస్థ నుంచి కొంత ఎక్కువగానే ధర లభిస్తుండటం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. అయితే ఇది సరిపోదని వాళ్లకు గిట్టుబాటు ధర వచ్చేంతవరకు పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించే వరకు రాజకీయ పార్టీలన్నీ ఐక్య పోరాటాలకు సిద్ధం కావాల్సి ఉందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తలకోన జల సాధన సమితి నాయకులు మారెళ్ల శ్రీనివాసులు, కుమార్ రెడ్డి, ఐఎఫ్టీయూ నాయకులు రుద్ర గోపి పాల్గొన్నారు.

బకాయి వేతనాలు మంజూరు అయ్యేలా చూడండి

విశాలాంధ్ర-సత్యవేడు: తమకు అందాల్సిన బకాయి వేతనాలు మంజూరు అయ్యేలా చూడాలని సత్యవేడు ప్రభుత్వ కమ్యూనిటీ వైద్యశాల పారిశుద్ధ్య కార్మికుల పలువురు విన్నవించారు.సోమవారం జిల్లా సిఐటియు ఉపాధ్యక్షులు రమేష్ ఆధ్వర్యంలో కార్మికులు వైద్యాధికారి డాక్టర్ సురేష్ను కలిసి బకాయి వేతనాలపై ప్రస్తావించారు.ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ఇప్పటికే పారిశుద్ధ్య కార్మికులకు దాదాపు ఆరు నెలల వరకు వేతనాలు అందాల్సి ఉందన్నారు. అలాగే భద్రత పరికరాలను, పారిశుద్ధ్య సామాగ్రిని కార్మికులకు సకాలంలో అందేలా చూడాలన్నారు. దీంతోపాటు కార్మికులకు సంబంధించి పిఎఫ్, ఈసీఐ వారి ఖాతాలో జమ అయ్యేటట్టు చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం డిమాండ్లపై వైద్యాధికారికి వినతి పత్రం సమర్పించారు. దీనిపై ఆయన స్పందిస్తూ పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను సంబంధిత కాంట్రాక్టర్ దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేటట్టు చూస్తానన్నారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం నాయకులు మురళి మరియు శానిటేషన్ కార్మికులు నేత, ప్రభావతి, శివ, దేవ నాయికి, కౌసల్య, శాంతి, మరియమ్మ, చిలకమ్మ, బీలర్గం తదితరులు పాల్గొన్నారు.

స్కీం వర్కర్స్‌పై రాజకీయ వేధింపులు ఆపాలి

ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ డిమాండ్

విశాలాంధ్ర-తిరుపతి: తిరుపతి జిల్లా వ్యాప్తంగా స్కీం వర్కర్స్ పై జరుగుతున్న రాజకీయ వేధింపులను తక్షణమే నిలువరించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కే రాధాకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక సందర్భంగా తిరుపతి జిల్లా డిఆర్డిఓకి స్కీం వర్కర్స్ యూనియన్ నాయకుల ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కే రాధాకృష్ణ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా అనేక ప్రభుత్వ పాఠశాలల్లో ఆశ మధ్యాహ్నం భోజన పథకాల ద్వారా పనిచేస్తున్న కార్మికుల పట్ల స్థానికంగా ఉన్నటువంటి కూటమి నాయకులు ప్రధాన హెడ్మాస్టర్ ల ద్వారా ఒత్తిడి తీసుకొని వచ్చి గతంలో పనిచేస్తున్న వారు మా పార్టీకి సహాయం చేయలేదు మాకు ఓట్లు వేయలేదు అందుకోసం వారిని తీసేసి మేము చెప్పిన వారిని ఆ పనిలో నియమించండని హుకుం జారీ చేస్తూ అప్రజా స్వామీకంగా ప్రవర్తిస్తున్నారని అలాంటి వ్యక్తులపై జిల్లా కలెక్టర్ స్పందించి చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. గత 15, 20 సంవత్సరాలుగా స్కూల్లో ఆశా లు గా మధ్యాహ్న భోజన వర్కర్స్ గా పనిచేస్తూ సాలీ సాలని జీతంతో కుటుంబాలు పోషించుకోలేక పోయినా స్కూల్ పిల్లల బాగోగులు చూసుకుంటూ పని చేస్తున్నటువంటి కార్మికుల పట్ల ఇప్పుడు వచ్చిన ప్రభుత్వం స్థానిక నాయకుల దురాహంకారం తో కక్ష్య పూరిత చర్యలు చేపట్టాలని చూడడం బాధాకరమన్నారు ఇలాంటి వారిపై ప్రభుత్వం కూడా చర్యలు తీసుకోవాలని కోరారు. అందుకోసమే గతం నుండి పనిచేస్తున్న ఏ ఒక్క కార్మికురాల్ని తొలగించిన ఏఐటియుసి చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు అవసరమైతే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌నీ కూడా కలిసి కార్మికుల హక్కులు కాపాడుకోవడానికి ఏఐటియుసి నిరంతరం పోరాటం చేస్తుందని ఈ సందర్భంగా హెచ్చరించారు. గతంలో పనిచేస్తున్న వారిపై నేటి అధికార పార్టీ నాయకులు వారిపైన హుకుమ్ జారీ చేసీ మీరు పనిలోకి రావద్దు మేము వేరే వారిని పెట్టుకుంటాము మీకు ఈ స్కూల్ కి సంబంధం లేదు అని చెప్పడానికి రాజకీయ పార్టీ నాయకులకు ఏమి సంబంధం ఉంటుంది. ఏది ఏమైనా పని చేస్తున్న వారి యొక్క ప్రవర్తనను బట్టి వారి సమయానికి భోజనం వసతులు కల్పించక పోయినా స్కూల్ స్వీపర్లుగా పనిచేస్తున్న వాళ్ళు స్కూల్ ని శు భ్రపరచకపోయినా అందుకు సంబంధించి స్కూల్ హెడ్మాస్టర్ చర్యలు తీసుకోవాలి తప్ప రాజకీయ నాయకుల ఒత్తిడి మేరకు స్కూల్ హెడ్మాస్టర్లు పనిచేయడం ఎంతవరకు సమంజసం కాదని. ఆయన ఈ సందర్భంగా ప్రశ్నించారు పనిచేస్తున్నటువంటి వారిని తొలగిస్తే మాత్రం ఏఐటీయూసీ చూస్తూ ఊరుకోదని అందుకు తగిన మూల్యం చెల్లించాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య మధ్యాహ్న భోజన పథకం జిల్లా కార్యదర్శి లాజర్ యూనియన్ నాయకులు కావేరి సుశీల తదితరులు పాల్గొన్నారు.

ఆర్.కె.అబాకస్ విద్యార్థికి కాల సముద్రం దర్శిల్‌లో అవార్డు ప్రదానం

విశాలాంధ్ర-తిరుపతి సిటీ: స్థానిక బైరాగిపట్టెడ నందు ఉన్న ఆర్.కె.అబాకస్ శిక్షణ కేంద్రంలో ఆన్‌లైన్ మాధ్యమం ద్వారా శిక్షణ పూర్తి చేసి ఏపికి చెందిన ఎన్ఆర్ఐ విద్యార్థి (నెదర్లాండ్స్) కాలసముద్రం దర్శిల్ అంతర్జాతీయ స్థాయిలో అబాకస్ పోటీల్లో ప్రథమ అవార్డు పొందారని ఆర్.కె.అబాకస్ ఛైర్మన్ డాక్టర్ తాతిరెడ్డి రామకృష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ దేశాల్లోనే ఆన్‌లైన్ మాధ్యమం ద్వారా గత 10 సంవత్సరాలుగా వేలాది మందికి శిక్షణ ఇస్తూ వివిధ పోటీల్లో గెలుపొందిన వారికి విజ్‌కిడ్ ఎడ్యుకేషన్ చెన్నై వారి ఆధ్వర్యంలో ప్రతి ఏటా జాతీయ, అంతర్జాతీయ పోటీలు నిర్వ హించి, అవార్డులు ప్రదానం జరుగుతుందని చెప్పారు. అందు లో భాగంగా సోమవారం ఉదయం బైరాగిపట్టెడ నందు తల్లిదండ్రుల సమక్షంలో అవార్డులను ప్రదానం చేశారని ఆర్.కె.అబాకస్ డైరెక్టర్ విమల తెలిపారు. అనంతరం విద్యార్థి సంపూర్ణ అభివృద్ధికి అబాకస్, వేదగణితం, గణిత ప్రమాణికాల పుస్తకాలను, మోటివేషన్ పుస్తకాలను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో వీక్ష స్కూల్ హెడ్‌మాస్టర్ ఆర్.కె.విమల, కోఆర్డి నేటర్ శ్రీనివాసులు, ఇన్‌ఛార్జి రమాదేవి, ఇతర అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ నెల 25వ తేది ఆదివారం డిస్ట్రిక్ట్ లెవల్ అబాకస్ పోటీలను నిర్వహించడం జరుగుతుందని, అన్ని పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు పాల్గొనవచ్చునని, ప్రతిభను కనబర్చిన వారికి వివిధ విభాగాల వారీగా ప్రథమ, ద్వితీయ, తృతీయ అవార్డులను నగదు బహుమతులు, మెరిట్ అవార్డులు అందజేయబడతాయని తెలిపారు. మరిన్ని వివరాలకు ఎం.ఆర్.పల్లి నందు గల ఆర్.కె.అకాస్ సెంటర్ నందు (సెల్ నెం.7386502450) గాని, లేక కె.టి.రోడ్ నందు గల ఆర్.కె.అబాకస్ (సెల్ నెం.9000976246), బైరాగిపట్టెడనందు గల ఆర్.కె.అబాకస్ సెంటర్ (సెల్ నెం.99895 00074) నందు సంప్రదించాలని ఆర్.కె.అబాకస్ ఛైర్మన్ డాక్టర్ తాతిరెడ్డి రామకృష్ణారెడ్డి తెలిపారు.

విద్యారంగంలో కాషాయకరణ, కార్పొరేటీకరణను అడ్డుకుందాం

ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కోశాధికారి ఎం. సాయి కుమార్

విశాలాంధ్ర-చంద్రగిరి: అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ 89వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా స్థానిక చంద్రగిరి పట్టణంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులతో కలిసి జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కోశాధికారి ఏం సాయి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఉన్న యావత్ విద్యార్థులకి ఏఐఎస్ఎఫ్ 89వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే దేశవ్యాప్తంగా, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రతి ఒక్క ప్రభుత్వ పాఠశాల, కళాశాల విశ్వవిద్యాలయాల్లో ఏఐఎస్ఎఫ్ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా పతాక ఆవిష్కరణ ఘనంగా జరుగుతున్నాయని అన్నారు. ఏఐఎస్ఎఫ్ నాయకత్వం 89 సంవత్సరాల సుదీర్ఘకాలంలో పోరాటంలో కేజీ నుంచి పీజీ వరకు విద్యార్థి విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు అదేవిధంగా విద్యార్థులకు ఉచిత విద్య వైద్యం ఉపాధి కల్పించాలని అనేక రకాలుగా పోరాటాలు కొనసాగిస్తున్నారు. గత ప్రభుత్వంలో నూతన జాతి విద్యా విధానాన్ని అమలుపరుస్తూ జీవో నెంబర్ 117 తీసుకువచ్చి రాష్ట్రవ్యాప్తంగా మూడు నాలుగు ఐదు తరగతులను విలీన ప్రక్రియలో భాగంగా 4500 పాఠశాలలు మూత వేయడం జరిగింది. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న టువంటి విద్యార్థులకు గతంలో మధ్యాహ్న భోజనం పథకాన్ని ఎత్తివే శారు అదేవిధంగా జీవో నెంబర్ 77 తీసుకొచ్చి ఫీజు రీయింబర్స్మెంట్ను విద్యార్థులకు అందనీయకుండా చేశారు. ఎన్డీఏ కూటమి వీటన్నిటిని దృష్టిలో పెట్టుకొని జీవో నెంబర్ 117 ను రద్దు చేసి మూతపడిన 4,500 పాఠశాలలను పున ప్రారంభించాలని అదేవిధంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం పథకాన్ని పున ప్రారంభిం చాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉదయ్ కుమార్ ఏఐటీయూసీ నాయకులు శ్రీరాములు విద్యార్థి నాయకులు ఓం రాజ్, సాయి సాంబ చందు తదితరులు పాల్గొన్నారు.

'హర్ ఘర్ తిరంగా' ర్యాలీని జయప్రదం చేయండి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ నేతృత్వంలో శ్రీకాళహస్తిలో మంగళవారం ఉదయం 9 గంటలకు నిర్వహించనున్న 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమం జయప్రదం చేయాలని ఆ పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గం కో-కన్వీనరు మేళాగారం సుబ్రహ్మణ్యంరెడ్డి కోరారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. పట్టణం లోని భేరివారి మండపం కూడలి నుంచి ఈ ప్రదర్శన ప్రారంభ మవుతుందని ఆయన తెలిపారు. శ్రీకాళహస్తి నియోజకవర్గ పరిధిలోని భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు, శ్రేయోభిలాషులు అందరూ పాల్గొని 'హర్ ఘర్ తిరంగా' ర్యాలీని జయప్రదం చేయాలని, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి పాల్గొననున్నట్లు ఆయన తెలిపారు.

విద్యార్థులకు మిఠాయిలు, పండ్లు పంపిణీ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి మండలం తొండమనాడు కు చెందిన రాపూరు వెంకటరమణమ్మ, చంద్రశేఖర్ దంపతుల కుమారుడు రాపూరు దినేష్ రెడ్డి జన్మదినం పురస్కరించుకుని సోమవారం తొండమనాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సుమారు 390మంది విద్యార్థులకు మిఠాయిలు, అరటి పండ్లు పంపిణీ చేశారు. తమ కుమారుని జన్మదినం పురస్కరించుకుని విద్యార్థులకు పండ్లు, మిఠాయిలు పంపిణీ చేయడం ఆనందంగా ఉందని వెంకటరమణమ్మ, చంద్రశేఖర్ దంపతులు ఈ సందర్భం గా అన్నారు. తమ బిడ్డను ప్రతి ఒక్కరూ ఆశీర్వదించాలని వారు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.కృష్ణయ్య, దాత చంద్రశేఖర్, దినేష్ రెడ్డి, పాఠశాల యాజమాన్య కమిటీ వైస్ ఛైర్ పర్సన్ డి. జై భున్నిసా, గ్రామ పెద్ద శివారెడ్డి, గ్రామస్తులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రాష్ట్ర మంత్రులకు ముక్కంటి ప్రసాదాలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, రెవిన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్‌కు సోమవారం శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి శ్రీకాళహస్తీశ్వరస్వామి తీర్థ ప్రసాదాలు అందజేశారు. తిరుమల శ్రీవారి దర్శనార్థం విచ్చేసిన మంత్రులు గొట్టిపాటి రవికుమార్, అనగాని సత్యప్రసాద్‌కు ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి రేణిగుంట విమానాశ్రయంలో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ముక్కంటి శేషవస్త్రంతో సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

యస్వీయూలో మాదకద్రవ్య నిరోధంపై ప్రతిజ్ఞ

విశాలాంధ్ర-తిరుపతి: శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని శ్రీనివాస ఆడిటోరియంలో యస్వీయూ రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు, వివిధ కళాశాలల ప్రిన్సిపాల్స్ విద్యార్థులతో ఈ రోజు ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. యువతలో మాదకద్రవ్యాల దుర్వినియోగంపై అవగాహన పెంచడానికి, మాదకద్రవ్యాల రహిత సమాజాన్ని నిర్మించడానికి, "వికసిత్ భారత్ కా మంత్ర, దేశ్ హెూ నషే సే స్వతంత్ర" అనే కార్యక్రమంలో భాగంగా సమావేశాన్ని విశ్వవిద్యాలయం అధికారులు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గౌరవ ఉపకులపతి ఆచార్య అప్పారావు ఆదేశాల తో నిర్వహించారు. రిజిస్ట్రార్ ఆచార్య ఎం.భూపతి నాయుడు యువత బాధ్యతల గురించి, కొన్ని దినపత్రికల్లో వచ్చిన సంఘటనలపై మాట్లాడారు. సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య రామ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో డ్రగ్స్ రహిత భారత్ కోసం ప్రతిజ్ఞ చేశారు. ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పద్మనాభం మాట్లాడుతూ సమాజాన్ని నిర్మించడంలో యువత చేయూత ఎంత అవసరమో వివరించారు. ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య దామోదర్ రెడ్డి విద్యార్థుల క్రమశిక్షణ, అధికారుల పర్యవేక్షణ చర్యలపై మాట్లాడారు. యూనివర్సిటీ చీఫ్ ఇంజనీర్ డా. తాండవ కృష్ణ, అధ్యాపకులు, అకడమిక్ కన్సల్టెంట్లు, రీసెర్చ్ స్కాలర్లు, విద్యార్థులు, ఇతర సహాయక సిబ్బంది పాల్గొన్నారు.

చేతి వృత్తుల వారిని ఆదుకోండి

టీడీపీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ గుమ్మడిపూడి దశరథాచారి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: చేతి వృత్తుల వారిని ఆదుకోవాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ గుమ్మడిపూడి దశరథాచారి విజ్ఞప్తి చేశారు. తిరుపతి పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర రెవిన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ను సోమవారం తిరుపతి నగరంలోని ఓ ప్రైవేటు హెూటల్‌లో డాక్టర్ గుమ్మడిపూడి దశరథాచారి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రులను ఈయన శ్రీకాళహస్తీశ్వరస్వామి శేష వస్త్రంతో సన్మానించి జ్ఞాపిక, ప్రసాదాలు అందజేశారు. అనంతరం రెవిన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ కు వినతిపత్రం సమర్పించారు. వైసీపీ ప్రభుత్వంలో జరిగిన రెవిన్యూ అక్రమాలపై విచారణ చేయడంతో పాటు... సమస్యలు పరిష్కరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇక బడుగు, బలహీన వర్గాల ప్రజలకు ఇంటి నివాస స్థలాలు ఇవ్వాలని కోరారు. భవనాలు ఏర్పాటుకు, క్లస్టర్ అభివృద్ధికి స్థలాలు ఇవ్వాలని దశరథాచారి మంత్రిని కోరారు. ఇక చేతివృత్తి దారులైన చేనేత, హస్తకళలు, ఇతర చేతి వృత్తుల వారికి స్థలాలను కేటాయించి వారి అభివృద్ధికి తోడ్పాలన్నారు. ముఖ్యంగా వ్యవసాయ దారులను ప్రోత్సాహించే విధముగా డీకేటీ పొలాలను శాశ్వత పట్టాలుగా ఇవ్వాలని ఆయన కోరారు. డీకేటీ పొలాలు శాశ్వత పట్టాలు మార్చితే భూ సమస్యలు తగ్గుముఖం పడతాయని దశరథాచారి అభిప్రాయపడ్డారు. ఇక హస్త కళలు, సన్న, చిన్న కళాకరులు, సూక్ష్మ, మధ్య తరగతి పరిశ్రమలకు విద్యుత్ రాయితీ ఇవ్వాలని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌ను ఆయన కోరారు. ఇందుకు ఇద్దరు మంత్రులు సానుకూలంగా స్పందించారు. ఈ సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ కార్యదర్శి వజ్రం కిషోర్, తొట్టంబేడు మండల టీఎన్ టీయూసీ అధ్యక్షులు చింతగింజల సునీల్ కుమార్, తిరుపతి పార్లమెంటు టీఎన్ఎస్ఎఫ్ కార్యదర్శి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

పని సర్దుబాటు ప్రక్రియను ఆపండి

విశాలాంధ్ర-తొట్టంబేడు: పని సర్దుబాటు ప్రక్రియను వెంటనే ఆపాలని రాష్ట్రోపాధ్యాయ సంఘం, ఫ్యాప్టో నేతలు డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం కేవీబీపురం మండల వనరుల కేంద్రంలో విద్యాశాఖాధికారి లక్ష్మీపతికి వినతిపత్రం సమర్పించారు. అసంబద్ధమైన నిర్ణయాలు, హేతుబద్ధత లేని ఆదేశాలు, క్షేత్ర స్థాయి ఇబ్బందులు గుర్తించకుండా పని సర్దుబాటు చేయడం మంచిది కాదన్నారు. ప్రభుత్వం ఈ విషయంలో తన నిర్ణయం మార్చుకోవాలన్నారు. లేదంటే ఫ్యాప్టో ఆధ్వర్యంలో విధులుబహిష్కరిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాగూరు, మోహన్‌బాబు, బాలాజీ, హేమాంబరధర రావు, మధు, ఎల్లారెడ్డి, అవిలాల మురళి రెడ్డి, శారద, కార్తిక, పద్మ, రషీదాబేగం తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ ఏనుగుల దినోత్సవం

విశాలాంధ్ర-పలమనేరు: పలమనేరు పట్టణంలో ఏనుగుల దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా స్థానిక ఫారెస్ట్ కార్యాలయం నుండి పెద్ద ఎత్తున బాలికల విద్యార్థులతో కలిసి స్థానిక నెహ్రూ విగ్రహం సమీపంలో ఉన్న టవర్ క్లాక్ వద్దకు నినాదాలు చేసుకుంటూ భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలమనేర్ ఫారెస్ట్ రేంజర్ శివన్న మాట్లాడుతూ... ఈ దినం ప్రపంచ ఏనుగుల దినోత్సవం జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని పేర్కొన్నారు. చుట్టుపక్కల ప్రాంతాల్లో ఉన్న అటవి జంతువుల పరిరక్షణ కోసం సిబ్బందితో నిత్యం పర్యవేక్షణ చేస్తున్నామని గుర్తు చేశారు. ముఖ్యంగా కౌండిన్య నది పరివాహక ప్రాంతంలో ఇప్పటికే 124 ఏనుగులు ఉన్నాయని వాటిని రక్షించుకోవడానికి పెద్ద ఎత్తున ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. పలమనేర్ రూరల్ ప్రాంతం ముసలమడుగు వద్ద ఏనుగుల సౌకర్యం కోసం ఒక కేంద్రాన్ని డెవలప్మెంట్ చేశామని పేర్కొన్నారు. ఇలా చేయడం వలన ఈ మధ్యకాలంలో ఏనుగుల దాడులు తగ్గుముఖం పట్టాయని భవిష్యత్తులో కూడా వాటి నుండి రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా గట్టి ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. పలమనేర్ పరిసర ప్రాంతాల్లో ఉన్న ప్రతి ఒక్కరూ అడవి జంతువులను, రక్షించడం, పోషించడం అలవర్చుకోవాలని అప్పుడే జంతువులపై మనకు విపరీతమైన ప్రేమ ఉంటుందన్నారు. మరి కొంతమంది అటవీ జంతువులను వేటాడి వాటి మాంసాన్ని ఇతర ప్రాంతాల్లో విక్రయిస్తున్నట్లు సమాచారం ఉందని ఇప్పటికే అటువంటి వారిపై నిఘా ఉంచి హెచ్చరికలు చేసి నివారణ చర్యలు చేశామన్నారు. భవిష్యత్తులో అటువంటివారు ఎవరైనా వన్య మృగాల జోలికి వచ్చి వాటిని నాశనం చేయాలనుకుంటే కఠినమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలమనేరు పరిరక్షణ సమితి నాయకులు, బాలికల హైస్కూల్ విద్యార్థినులు, ఫారెస్ట్ అధికారులు పాల్గొన్నారు.

భూ సమస్యలను పరిష్కరించాలని సిపిఐ వినతి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి మండలంలో ఉన్న భూ సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీపీఐ నేతలు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు వారు సోమవారం శ్రీకాళహస్తి తహసీల్దారు లక్ష్మీనారాయణను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ ఏరియా కార్యదర్శి జనమాల గురవయ్య, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం ఏరియా కార్యదర్శి మించల శివకుమార్ పాల్గొని మాట్లాడుతూ... శ్రీకాళహస్తి మండలంలో వాగవేడు, ముచ్చివోలు, బీవీపురం, కేవీమిట్ట, సుబ్బానాయుడుకండ్రిగ గ్రామాల్లో ఇంటి స్థలాలు లేక అనేక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. వాగవేడు సర్వే నెంబరు సర్వే 1/2లో దళితులు సాగుచేసుకుంటున్న సుమారు 60 ఎకరాల భూమికి పట్టాలు ఇవ్వాలని వారు డిమాండు చేశారు. ఈ సమస్య చాలా కాలంగా ఉందన్నారు. రామాపురం, తొండమనాడు, ఎగువవీధి, అమ్మపాలెం, పుల్లారెడ్డికండ్రిగ గ్రామాల వారికి పట్టాలు మంజూరు చేశారని... ఆ భూములను సర్వే చేసి హద్దులు చూపించాలన్నారు. ముచ్చివోలు 47 కుటుంబాలకు ఇచ్చిన ఇంటి పట్టాలను పెత్తందారులు కబ్జా చేశారని... వారి నుంచి ఈ భూమికి విముక్తి కలిగించాలని వారు డిమాండు చేశారు. దళితుల పంట కాలువ అగ్రవర్ణాల వారు పూడ్చి వేయడంతో దళితులు సాగు చేయలేని పరిస్థితికి వచ్చిందన్నారు. ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్, బాబు, చిన్నయ్య, శ్రీధర్, వినాయక, చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

భారతీయ జనతా పార్టీ శ్రీకాళహస్తి గ్రామీణ మండల ఉపాధ్య క్షులు సుబ్రహ్మణ్యంరాజు తండ్రి మృతి చెందడంతో కాలంపల్లెకు వెళ్లి ఆయన భౌతిక కాయాని ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ చంద్రప్ప నివాళులు అర్పించారు. అదేవిధంగా బీజేపీ నేత ధర్మయ్య తండ్రి మృతి చెందడంతో ఆయన భౌతిక కాయానికి పూలమాల వేసి చంద్రప్ప నివాళి అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

– విశాలాంధ్ర-శ్రీకాళహస్తి

ఆపస్ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర శాఖ పిలుపు మేరకు సోమవారం శ్రీకాళహస్తి మండలం ముచ్చివోలు ఉన్నత పాఠశాలలో పని సర్దుబాటుకు వ్యతిరేకంగా మధ్యాహ్న భోజన విరామ సమయంలో నిరసన చేశారు. ఈ సందర్భంగా ఆపస్ సంఘం నేతలు మాట్లాడుతూ...కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఇంతవరకు ఉపాధ్యాయ సంఘాలతో సమావేశమై విద్యాశాఖలో ఉన్నటువంటి సమస్యలు గురించి చర్చించకపోవడం బాధాకరమన్నారు. గత ప్రభుత్వం జీవో నెంబర్ 117, 128 ద్వారా పాఠశాలల విలీనం జరిపి విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసిందని వారు ఆరోపించారు. అదే జీవోలతో కూటమి ప్రభుత్వం పని సర్దుబాటు జరపడం... ఉపాధ్యాయులను మిగులుగా చూపించడం ఆందోళన కలిగిస్తోందన్నారు. ప్రభుత్వానికి ఎన్నిసార్లు విజ్ఞప్తులు చేసినా ఇంతవరకు ఉపాధ్యాయ సంఘాల సమావేశం ఏర్పాటు చేయలేదన్నారు. పదోన్నతులు నిర్వహించి... ఖాళీ అయిన పోస్టులకు విద్యా వలంటీర్లను నియమించాలన్నారు. ఇందుకు ఉపాధ్యాయ సంఘాల నుంచి తగిన సూచనలను సలహాలను ప్రభుత్వం స్వీకరించాలన్నారు. అప్పటివరకు పని సర్దాబాటు వాయిదా వేయాలని వారు డిమాండు చేశారు.

దళితులను చీల్చేందుకే వర్గీకరణ నాటకం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: దళితులను రెండుగా చీల్చి రాజకీయ లబ్ధి పొందుందుకే ఎస్సీ వర్గీకరణ నాటకాన్ని ప్రస్తుత రాజకీయ పార్టీలు తెరపైకి తెచ్చాయని దళిత నాయకులు పులి శ్రీకాంత్ పేర్కొన్నారు. శ్రీకాళహస్తి పట్టణంలోని అంబేద్కర్ భవన్ లో సోమవారం మాల నేతలు ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జై భీమ్ ఆర్మీ వ్యవస్థాపకులు పులి శ్రీకాంత్ మాట్లాడుతూ... ఎస్సీలను పూర్తిగా అణగదొక్కేందుకే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ వర్గీకరణ చేపడుతున్నా యన్నారు. ఈ వర్గీకరణ ద్వారా ఒకటిగా ఉన్న మాల, మాదిగలు రెండుగా చీలిపోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. వర్గీకరణతో పాటు అత్యంత దారుణమైన క్రీమిలేయర్ విధానాన్ని అవలంబించేందుకు ఇది చాలా దుర్మార్గమైన విధానం అన్నారు. విభజించు పాలించు రీతిన వ్యవహరిస్తున్న పాలక పక్షాలకు తగిన బుద్ధి చెప్పాల్సిన పరిస్థితి ఆసన్నమైందన్నారు. మాల కులానికి ప్రతి ఒక్కరూ ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు కూలి రవికుమార్, అల్లం మణి, బీఎస్ఎన్ఎల్ నాగరాజు, డి.సుబ్రహ్మణ్యం, చెంచురాజు, చింతా రాజేంద్ర, కనపర్తి చంద్రశేఖర్, కొప్పల మురళి, కాంగ్రెస్సు, నెలవల ప్రసాద్, పెరిమిడి రఘు, దివాకర్, శివ శంకర్ ప్రసాద్, సుబ్రహ్మణ్యం, ధారా వినోద్, నరసింహులు, బోనుపల్లి నాగరాజు, వెంకటరమణయ్య, గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రతి బడి ఒక భరతమాత గుడి కావాలి

విశాలాంధ్ర-కార్వేటినగరం: ప్రతి పాఠశాల భరత మాత గుడి కావాలని క్రీడా కన్వీనర్ మాండవ్య అన్నారు. సోమవారం మండల విద్యాశాఖ కార్యాలయంలో పాఠశాల హెచ్ఎంలతో కలిసి భరత మాత చిత్రపటాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రీచ్ గ్లోబల్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఆఫీస్ భారత్మాత చిత్ర పటాన్ని రాష్ట్ర వ్యాప్తంగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. కార్వేటినగరం మండలంలో ప్రతి పాఠశాలలో ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా భారత మాత చిత్రపటాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యాయ సంఘం మండల అధ్యక్షుడు కర్ణం గిరిబాబు, జిల్లా కార్యదర్శి విజయ్, హెచ్ఎం కేశవులు, ఉపాధ్యాయులు హరిత, గుణ పలువురు పాల్గొన్నారు.

కాణిపాకం ఈవో బదిలీ

విశాలాంధ్ర-చిత్తూరు: కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి ఆలయ ఈవో వెంకటేష్ ను ప్రభుత్వం బదిలీ చేసింది. ఈ మేరకు సోమవారం ఆదేశాలు జారీ అయ్యాయి. కాణిపాకం దేవస్థానం కార్యనిర్వాహణాధికారి వెంకటేష్ ను జిఏడి రిపోర్ట్ చేయాలని ప్రభుత్వం తెలిపింది.

ఎఐటీయూసి జాతీయ సమితి సమ్మేళనాలు జయప్రదం చేయండి

ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్షులు ఎన్.శ్రీరాములు పిలుపు

విశాలాంధ్ర-చంద్రగిరి: ఏఐటీయూసీ నాయకత్వం సెప్టెంబర్ 1 2 3 తేదీలలో విశాఖపట్నంలో నిర్వహించే జాతీయ సమితి సమ్మేళనాలు జయప్రదం చేయాలని ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్షులు ఎన్. శ్రీరాములు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా చంద్రగిరిలో సోమవారం ఆయన గోడ పత్రికలు విడుదల చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎన్ శ్రీరాములు మాట్లాడుతూ హమాలీ ఆటో వర్కర్స్‌కి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని అనేక దఫాలుగా ఉద్యమాలు చేస్తున్నా వారికి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయకపోవడం విడ్డూరమని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరిస్తున్నామన్నారు. అలాగే భవన నిర్మాణ కార్మిక సంఘం సంక్షేమ బోర్డు నిధులు సక్రమంగా భవన నిర్మాణ కార్మికులకు అందే విధంగా చూడాలన్నారు. పెండింగ్ లో ఉన్న 32 వేల క్లైమ్స్ వెంటనే విడుదల చేసి కార్మికులను ఆదుకునే దిశగా ప్రభుత్వం చొరవ తీసుకోవాలన్నారు. ఇసుక సక్రమమైన పద్ధతుల్లో సరఫరా చేయాలని అలాగే ఆశ అంగన్వాడి మిడ్ డే మిల్క్ స్కూల్ ఆయాలకు స్కీం వర్కర్స్ గ్రామపంచాయతీ వర్కర్స్ అందరికీ కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారంగా వారికి వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేసారు. ఏఐటీయూసీ ఆధ్వర్యంలో అనేక పోరాటాలతో సాధించుకున్న చట్టాలను అమలు చేయాలని కార్మికులకు న్యాయం చేకూర్చే చట్టాలు తీసుకురావాలి తప్ప కార్మికుల నడ్డి విరిసే పద్ధతిలో ఉండకూడదని హెచ్చరించారు. రైతులు విద్యార్థులు కార్మికులు పోరాడి సాధించుకున్న విశాఖ ఉక్కును ప్రైవేటు కరణ చేయకూడదని ఉద్యమిస్తున్నామని ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకొని ప్రవేటీకరణ ఆపాలని డిమాండ్ చేస్తూ పై సమస్యల పైన విశాఖపట్నంలో జరిగే ఏఐటీయూసీ జాతీయ సమితి సమావేశంలో కార్మిక హక్కుల కోసం సుదీర్ఘ పోరాటాలకు సిద్ధమవుతావని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు కోటిరెడ్డి, రవి, రాజశేఖర్, రమేష్, తులసి, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వద్దు

- అధికారులకు కమిషనర్ మౌర్య ఆదేశం

విశాలాంధ్ర-తిరుపతి సిటీ: ప్రజా ఫిర్యాదుల కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన వినతులను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమం నిర్వహించారు. మేయర్ శిరీష, డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ, కార్పొరేటర్లు శాలిని, ఉమా అజయ్ కమిషనర్ ను కలిసి తమ వార్డుల్లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సోమవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో 62 మంది వినతులు అందాయని అన్నారు. ఇందులో ముఖ్యంగా నగరంలోని రోడ్లలో ఉన్న గుంతలను పూడ్చాలని, పారిశుద్ధ్య పనులు మరింత మెరుగ్గా జరిపించాలని డిప్యూటీ మేయర్ కోరారు. వర్షాలకు తమ వార్డు జలమయం అవుతోందని పరిష్కరించాలని కార్పొరేటర్ ఉమా అజయ్ కోరారు. బైరాగిపట్టెడ ప్రాంతంలో అనేక సమస్యలు ఉన్నాయని, ఒకసారి పరిశీలించి పరిష్కరించాలని కార్పొరేటర్ షాలిని కోరారు. శెట్టిపల్లి భూముల సమస్య పరిష్కరించాలని కోరగా పూర్తిగా అవగాహన చేసుకుని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. చేపల మార్కెట్ దుకాణాల ధరలు తగ్గించాలని వ్యాపారస్తులు కోరగా, పెండింగ్ బిల్లులు చెల్లించాలని చెప్పారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ చరణ్‌తేజ్ రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజినీర్ మోహన్, మునిసిపల్ ఇంజినీర్ వెంకట్రామిరెడ్డి, సెక్రటరీ రాధిక, డీఈలు విజయకుమార్ రెడ్డి, సంజయ్ కుమార్, నరేంద్ర, మహేష్, రాజు, శ్రావణి, ఆర్ఓలు సేతు మాధవ్, కేవీల్ వర్మ, ఏసీపీ బాల సుబ్రమణ్యం, మేనేజర్ చిట్టిబాబు, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసరావు, వెటర్నరీ ఆఫీసర్ నాగేంద్ర, హార్టికల్చర్ ఆఫీసర్ హరికృష్ణ, శానిటరీ సూపర్ వైజర్లు చెంచయ్య, సుమతి పాల్గొన్నారు.

బీవీ పాలెం పోలేరమ్మ తిరనాళ్ళలో పాల్గొన్న ఎంఎల్ఏ

విశాలాంధ్ర-తడ: మండల పరిధిలోని భీములవారిపాలెం గ్రామంలో జరుగుతున్న పోలేరమ్మ తిరునాళ్లలో సూళ్లూరుపేట శాసనసభ్యులు డాక్టర్ నెలవల విజయశ్రీ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు రెండు రోజులపాటు నిర్వహిస్తున్న పోలేరమ్మ తిరణాలలో ఆదివారం రాత్రి అమ్మవారి విగ్రహాన్ని గ్రామస్తులు ఊరేగింపు నిర్వహించారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తమ మొక్కుబడులను తీర్చుకొన్నారు. ఈ సందర్భంగా నెలవల విజయశ్రీ సోమవారం భీములవారిపాలెంలో ఉన్న పోలేరమ్మ ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఎమ్మెల్యే దంపతులను పూలమాలలు, శాలువాలు వేసి ఘనంగా సన్మానిం చారు. ఎమ్మెల్యేతోపాటు సూళ్లూరుపేట నియోజకవర్గం ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం, సుధాకర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, మురళీ రెడ్డి, బొమ్మన పలని బొమ్మన శ్రీధర్, సెల్వం, టీకే శ్రీనివాసన్, సుధాకర్ ప్రకాష్ పాల్గొన్నారు.

అన్ని దానాల్లోకెల్లా అన్నదానం మిన్న

విశాలాంధ్ర-గూడూరు: అన్ని దానాల్లోకెల్లా అన్నదానం మిన్న అని శ్రీ కృష్ణా సేవా సమితి అధ్యక్షుడు మయూరి శ్యామ్ యాదవ్ పేర్కొన్నారు. సోమవారం గుడూరు పట్టణం లోని గమళ్ళపాలెం ప్రాంతంలో ఉన్న మెప్మా సౌజన్యంతో పై ఫ్రెండ్స్ అసోసియేషన్ వసతి గృహం నందు మయూరి శ్యామ్ యాదవ్ దాతృత్వంతో అన్న దానాకార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మయూరి శ్యామ్ యాదవ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మహేశ్వరి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికాభివృద్ధి ప్రణాళికపై శిక్షణ సమావేశం

విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ: పంచాయతీరాజ్ శాఖ ఆదేశాల మేరకు పంచాయతీ ఆర్థిక అభివృద్ధి ప్రణాళిక పై శిక్షణ సమావేశం మూడు రోజుల పాటు ప్రభుత్వ ఆదేశాలతో గ్రామాల్లో పారిశుద్ధ్యం, తాగు నీరు, ఇతర అభివృద్ధి కార్యక్రమాలపై పంచాయతీ సర్పంచులు, కార్యదర్శులకు శిక్షణ తరగతులు మండల పరిషత్ అభి వృద్ధి కార్యాలయంలో సోమవారం ఇంచార్జ్ ఎంపీడీవో త్రివిక్రమ్‌రావు అధ్యక్షతన, డిఎల్‌పిఓ రవీంద్రనాథ్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఎల్‌పిఓ, రవీంద్రనాథ్ మాట్లాడుతూ గ్రామ పంచాయితీ అభివృద్ధి చెందుటకు పంచాయితీ పరిధిలో ఉన్న వనరులను సమకూర్చుకొని అభివృద్ధి చెందుటకు తోడ్పడాలని కోరారు. నిధులు బాధ్యతలు ఆదాయ వనరులు అంశాలపై సర్పంచులు అధికారులు శిక్షణ ద్వారా తెలుసుకోవాలని తెలిపారు. ఈ శిక్షణ టిఓటిల ద్వారా శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్లు పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

తిరుచానూరు పెద్ద చెరువుకు పూడ్చిన తూములను తొలగించండి

- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య

విశాలాంధ్ర - తిరుపతి రూరల్ : తిరుపతి రూరల్ మండలం తిరుచా నూరు గ్రామపంచాయతీ పరిధిలోని తిరుచానూరు పెద్ద చెరువుకు పూడ్చేసిన తూములను వెంటనే తొలగించి నీటిపా రుదలకు అనుకూలంగా కాలవ నిర్మా ణం చేపట్టాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక సందర్భంగా తిరుపతి జిల్లా డిఆర్డిఓ గారికి సిపిఐ నగర సమితి కార్యదర్శి జె విశ్వనాథ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని సమ ర్పిం చడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య మాట్లాడుతూ తిరుపతి రూరల్ మండలం తిరుచానూరు గ్రామపంచాయతీ పరిధిలోని తిరుచానూరు పెద్ద చెరువు అనగా అర్బన్ హార్ట్ గ్రాండ్ రిడ్జ్ హొటల్ ఉన్న ప్రాంతంలో గత కొన్ని రోజులుగా కురు స్తున్న వర్షాలకు చెరువు పూర్తిగా నీళ్లతో నిండిపోయి ఉన్నదని ఈ నీళ్లు గతంలో పారుదలకు అనుకూలంగా ఉన్న తూములను కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు పూడ్చి వేయడం వల్ల నీళ్లు విపరీతంగా నిలిచిపోయాయని అందువలన నీటిని గాన తూములగుండా వదలక పోతే చెరువు కట్ట గండిపడి చెరువు కింద ఉన్న కాలనీలన్నీ మునకకు గురవుతాయని ఆయన హెచ్చరించారు. తిరుపతిలో ఉన్న కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు చెరువు కాలవ పరంబోకులన్నిటిని ఆక్రమించుకోవాలని దురాలోచనతో చెరువు తూములను పూడ్చి వేయడం జరిగిందని ఇది అత్యంత ప్రమాదకరమైన చర్యని ఈ చర్యలను తక్షణమే కలెక్టర్ స్పందించి పూడ్చి చేసిన తూములను తిరిగి యధాతథగా తెరి పించి నీటిపారుదల చేయ కపోతే భవిష్యత్తులో దిగువన ఉన్న కాలనీలన్నీ వరదకు ముంపుకు గురై అనేక కాలనీలు మునిగిపోయే ప్రమాదం ఉందని వారు గుర్తుచేశారు. అందుకోసం తక్షణమే కలెక్టర్ గారు స్పందించి పూడ్చేసిన తూములను తిరిగి పూడికి తీయించి కాలువలను మరమ్మత్తు చేయించి చెరువు నీళ్లు పారుదలకు ఉపయోగంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేయాల్సి ఉంటుందని హెచ్చరించారు . సిపిఐ నగర కార్య దర్శి జల్లా విశ్వనాథ్ మాట్లాడుతూ తిరుచానూరు గ్రామ పంచాయతీ పెద్ద చెరువు క్రింది భాగంలో గత 15 సంవత్సరాలుగా ఇండ్లు నిర్మించుకొని కాపురం ఉంటున్న ఏ.బి. బర్డన్ కాలనీ పేదలకు శాశ్వత త్రాగునీరు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆ కాలనీ వాసులకు శాశ్వత త్రాగునీరు సౌకర్యం ఏర్పాటు చేసి అదే విధంగా రోడ్ల నిర్మాణం చేపట్టడం డ్రైనేజీ కాలువలు నిర్మించడం లాంటి మౌలిక వసతులు కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్చేశారు. ఈ వినతిపత్రం ఇచ్చిన వారిలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కే.రాధా కృష్ణ ఏబి బర్డన్ కాలనీ శాఖ కార్యదర్శి ఎం.రామ కృష్ణ, కె.పద్మనాభరెడ్డి , కే వై రాజా ఎం.శివ, నాగేంద్ర, వెంకటేష్, లక్ష్మి, ప్రమీల ఇతర కాలనీ వాసులందరూ పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 164 అర్జీలు

విశాలాంధ్ర - తిరుపతి సిటీ : ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన అర్జీలను నిర్దేశించిన సమయం లోపు పరిష్కారం చూపాలని, అలసత్వం వహించరాదని జిల్లా రెవెన్యూ అధికారి పెంచల కిషోర్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం స్థానిక జిల్లా కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో డీఆర్ఓ పెంచల కిషోర్, డిప్యూటీ కలెక్టర్లు దేవేంద్ర రెడ్డి, చంద్రశేఖర్, కోదండ రామిరెడ్డి తో కలిసి వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారుల నుంచి వినతులను స్వీకరించారు.శాఖల వారీగా అర్జీల వివరాలు : రెవెన్యూ శాఖ 110, ఎంపీడీఓ -4, పోలీస్ శాఖ- 3, ఏడీ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ 4 , మున్సిపల్ కమిషనర్ 3, విద్యా శాఖ -3, అసిస్టెంట్ కేన్ కమిషనర్ -1, పీడీడీఆర్డీఏ -5, హార్టికల్చర్- 1, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ -1, డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ ఏ పి ఎస్ డబ్ల్యూ ఆర్ ఈ ఐ ఎస్ -4, అటవీ శాఖ 1, డ్వామా -7, సూపరింటెండెంట్ ఆఫ్ ఇంజనీరింగ్ 2, ఐసీడీఎస్ -1, డీఎంహెచ్ఓ -2, హౌసింగ్ -2, ఎస్సీ కార్పొరేషన్ -3, ఈ ఈ రోడ్స్ అండ్ బిల్డింగ్స్ -1, ఏపీఎస్ ఆర్టీసీ-1, డీపీఓ-4, పంచాయత్ సెక్రటరీ -1 మొత్తం 164 వినతులు వచ్చాయి. అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి వేగవంతంగా నాణ్యతగా, అర్థవంతంగా పరిష్కరించాలని గ్రీవెన్స్ కు హాజరయినవివిధ శాఖలకు సంబంధించిన అధికారులను జిల్లా రెవెన్యూ అధికారి ఆదేశించారు.

మంత్రులను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే ఆరణి

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తిరుమల శ్రీవారి దర్శనార్థం తిరుపతికి వచ్చారు. ఈ సందర్భంగా తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, ఆరణి శివకుమార్ మంత్రులను మర్యా దపూర్వకంగా కలిశారు. మంత్రులకు శాలువాలు కప్పి పుష్పగుచ్ఛాలు అందించి సత్కరిం చారు. కార్యక్రమంలో పలువురు జనసేన నాయకులు పాల్గొన్నారు.

తిరుమల శ్రీవారిని దర్శించుకున్న మంత్రులు

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : తిరుమల శ్రీవారిని నేటి సోమ వారం ఉదయం రెవెన్యూ, విద్యుత్ శాఖ మంత్రులు అనగాని సత్య ప్రసాద్, గొట్టిపాటిరవి కుమార్ వి ఐ పీ విరామ సమ యంలో దర్శించుకుని ఆలయం వెలుపల మీడియాతో మాట్లా డారు. మొదటగా రెవెన్యూ శాఖ మంత్రి మాట్లాడుతూ ... తెలుగు ప్రజ లందరూ బాగుండాలని, రాష్ట్రం సుభిక్షంగా ,సస్య శ్యామ లంగా ఉండాలని కోరుకున్నానని, గతంలో జరిగినటు వంటి అన్యా యాల వలన ఇబ్బంది పడిన రాష్ట్రాన్ని తిరిగి గాడిలో పెట్టాలని ప్రజలందరూ ఏకతాటిపై ఓటు వేసి కూటమి ప్రభుత్వాన్ని గెలిపించి చంద్రబాబు నాయుడు ని ముఖ్యమంత్రిగా చేశారని తెలిపారు. ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత కూడా తిరుమ లలో నేడు లక్ష మందికి పైగా ముక్కులు తీర్చుకోవడం స్వయం గా చూస్తున్నానని, గత ఐదు సంవత్సరాలుగా తీవ్రంగా నష్టపో యామని 30 సంవత్సరాల వెనక్కి వెళ్ళామని, నష్టపోయిన కాలాన్ని తిరిగి పునర్నిర్మించు కోవడం కోసం మెరుగ్గా ముందుకె ల్తూ భావితరాలకు మంచి చేయాలని లక్ష్యంతో గతంలో 2020 విజన్ తో ముందుకొ చ్చారని, నేడు 2047 అనే విజన్తో ముఖ్యమంత్రి ముందుకెళు తున్నారని తెలిపారు. రాష్ట్రమే కాదు దేశం కూడా మున్ముందు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మన ముఖ్యమంత్రి గారు అడుగులు వేస్తున్నారని తెలిపారు. తాను కూడా ముఖ్యమంత్రి గారిని అనుసరిస్తూ రెవెన్యూ శాఖ తరపున రెవెన్యూ సదస్సులను పెట్టి గత ఐదు సంవత్సరాలు ఈ రాష్ట్రంలో అన్యాక్రాంతం అయినటువంటి భూములకు సంబం ధించి రెవెన్యూ సమస్యల పరిష్కారం చేయడం జరుగుతుందని తెలిపారు. ఈనెల 16వ తేదీ నుంచి 45 రోజులపాటు రెవెన్యూ సదస్సు నిర్వహించి అందులో రెవెన్యూ సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. గ్రామాలలో ఉన్నటు వంటి ప్రజలు ఫిర్యా దులు ఇవ్వడానికి భయపడుతు న్నారని సమా చారం తమ వద్దకు వచ్చిందని, ప్రజలను ఎవరైనా భయభ్రాం తులకు గురి చేస్తే అట్టివారిపై చర్యలు తీసుకుం టామని తెలిపారు. అలాంటి వారి కోసం ప్రత్యేకంగా కాల్ సెంటర్ పెట్టి వారి నుండి ఫిర్యాదులను తీసుకొని పరిష్కరించే దిశగా ప్రభు త్వం ముందుకు వెళుతుందని తెలి పారు. వందల సంవత్స రాలుగా అన్యాక్రాంతమైన అసైన్మెంట్ ల్యాండ్స్ ను పరిశీలించి వాటికి పరిష్కారం చూపే దిశగా ప్రతి పేదవాడికి న్యాయం జరిగేలా ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. విద్యుత్ శాఖ మంత్రి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మొదటిసారిగా తిరుమల శ్రీవారిని దర్శించుకొనుటకు తాను, రెవెన్యూ శాఖ మంత్రి వచ్చామని ప్రజలకి మంచి చేయాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి ముందుకు వెళుతున్నారని తాము కూడా వారి మార్గంలోనే వెళ్లి , ప్రజలు నచ్చే, మెచ్చే విధంగా పరిపాలనను కొనసాగిస్తామని, గత ప్రభు త్వం చేసినటువంటి పొరపాటులు సరిదిద్దుకుంటూ ముందుకెళ తామని తెలిపారు. గడిచిన ఐదు సంవత్సరాలలో ఒక్క మెగా వాట్ విద్యుత్తు ఉత్పత్తి ఎక్కడ కూడా రాష్ట్రంలో జరగలేదని, విద్యుత్ చార్జీలను పరిశీ లిస్తే ఏడు ఎనిమిది సార్లు పెంచారని, ప్రజలపై పెనుబారాన్ని మోపారని, రైతులకు మెరుగైన విద్యుత్ సౌకర్యం, ప్రజలకు నాణ్యమైన విద్యుత్తునిస్తు వినియోగానికి తగ్గ విద్యుత్తును ఉత్పత్తి చేయడానికి మార్గాలను అన్వేషిస్తామని తెలిపారు. ఎన్నికల సమయంలో చెప్పిన మాటకు కట్టుబడి ఉంటామని రైతులు నష్టపోయే విధంగా ఏ విధమైన నిర్ణయం తీసుకోబోమని తెలిపారు.

మంత్రులను సన్మానించిన టీడీపీ నాయకులు

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : తిరుపతి రూరల్ మండలం పేరూరు బండపై వెలసిన వకుళామాత దర్శనార్థం వచ్చిన రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ లను సోమవారం తిరుపతి రూరల్ మండల టీడీపీ నాయకులు శివారెడ్డి, రోసిరెడ్డి, ప్రభులు పుష్ప గుచ్ఛం ఇచ్చి దుశ్శాల వాతో ఘనంగా సన్మానించారు.మంత్రులను సన్మా నిస్తూ వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

బాడీ బిల్డింగ్ రాష్ట్రస్థాయి పోటీల్లో

మూడో స్థానంలో విద్యార్థి సునీల్

విశాలాంధ్ర- సత్యవేడు: చెన్నై మాధవరంలో జరిగిన రాష్ట్రస్థాయి బాడీ బిల్డింగ్ పోటీల్లో సత్యవేడు మండలం కొల్లడం గ్రామానికి చెందిన ఎంపీటీసీ సెల్విరమణ కుమారుడు కే.సునీల్ మూడో స్థానంలో నిలిచారు.ఆదివారం మాధవరంలో ప్రపంచ ఫిట్నెస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో బాడీ బిల్డింగ్ రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహించారు.ఈ నేపథ్యంలో బాడీ బిల్డింగ్ పోటీలలో 20 మంది బిల్డర్స్ పాల్గొన్నారు.ఈ క్రమంలో తమిళనాడు పూ0దమల్లి సవిత యూనివర్సిటీలో చదువుతున్న నాలుగవ సంవత్సరం బీటెక్ విద్యార్థి సునీల్ మూడవ స్థానాన్ని కైవసం చేసుకున్నారు.తదనంతరం ఫిట్నెస్ ఫెడరేషన్ నిర్వాహకుల చేతుల మీదుగా మెడల్,కప్పు, ప్రశంసా పత్రాన్ని బిల్డర్ విజేత సునీల్ అందుకున్నారు.కాగా తమిళనాడులో నిర్వహిస్తున్న బాడీ బిల్డర్ అసోసియేషన్ పోటీల్లో గత మూడేళ్లుగా విద్యార్థి సునీల్ మూడవ వస్తానని కైవసం చేసుకున్నట్టు బిల్డర్ తల్లిదండ్రులు సెల్వి రమణ చెప్పారు.ఈ సందర్భంగా బాడీ బిల్డర్ పోటీల్లో మూడవ స్థానంలో నిలిచిన సునీల్ కు స్థానిక ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం, టిడిపి మండల అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ రెడ్డి అభినందనలు తెలిపారు.

తిరుపతి కలెక్టరేట్లో 'మీకు తెలుసా'?

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: జిల్లా హెచ్ఐవీ ఎయిడ్స్ నివారణ, నియంత్రణ మండలి, వివిధ స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో హెచ్ఐవీ ఎయిడ్స్ నిర్మూలనపై తిరుపతి కలెక్టరేట్లో 'మీకు తెలుసా' అవగాహన కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో అన్ని విభాగాధిపతులు, తిరుపతి జిల్లా చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్స్ స్కీం స్టాఫ్, స్వచ్ఛంద సేవ సంస్థల సభ్యులు, గ్రాసం, పాస్ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కుష్టు ఎయిడ్స్, క్షయ నియంత్రణ అధికారి శ్రీనివాసుల రెడ్డి మాట్లాడుతూ.. హెచ్ఐవీ గురించి ప్రజల్లో అవగాహన పెం పొందించేందుకు 2 నెలల పాటు 'మీకు తెలుసా' జిల్లా స్థాయి ఇంటెన్సిఫైడ్ ఐఈసీ క్యాంపెయిన్ ప్రారంభించినట్లు చెప్పారు. అంతర్జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా నిర్వహించినట్లు తెలిపారు. జిల్లా స్థాయి కార్యక్రమంలో భాగంగా సోమవారం పోస్టర్లను ఆవిష్కరిం చారు. హెచ్ఐవీ, సుఖవ్యాధులుల గురించి అవగాహన పెంపొం దించడంతో పాటు వివక్ష తగ్గించేందుకు కార్యక్రమాలు చేపడు తున్నట్లు చెప్పారు.